

నేటి దినపత్రిక

# సూర్య

మంగళవారం
12 డిసెంబరు
2023
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల


## ఆంధ్ర తీర ప్రాంతంలో వాతావరణ ప్రభావాల తగ్గింపు చర్యలేవి: ఎంపి మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్ర తీరప్రాంతంలో వాతావరణ ప్రభావాల తగ్గింపునకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. భౌగోళిక పరిస్థితుల వలన ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో వచ్చే వడగాలులతో సంభవించే తీవ్ర వాతావరణ ప్రభావాల తగ్గింపునకు రాష్ట్రాల ఒప్పందంతో కేంద్రం రూపొందించిన పథకాలు, వాటి నిర్వహణకు ఆంధ్రప్రదేశ్‌కు అందించిన ఆర్థిక సహాయం గురించి పార్లమెంట్‌లో మాగుంట అడిగి ప్రశ్నకు కేంద్ర భూ శాస్త్ర శాఖ మంత్రి కిరణ్ రిజిజు వివరణ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల తీర ప్రాంతాలలో సంభవించే తీవ్ర సంఘటనల, వడగాలుల వలన జరిగే ప్రాణ, ఆస్థుల నష్ట నివారణకు, పర్యవేక్షణ మరియు ముందస్తు హెచ్చరికల విధానాలను మెరుగుపరచుటకు భారత వాతావరణ శాస్త్ర శాఖ పలు చర్యలు చేపట్టిందని తెలిపారు. అందులో రాష్ట్ర ప్రభుత్వాలు, విపత్తు నిర్వహణ ఏజన్సీలు ముందస్తు జాగ్రత్తలు తీసుకొనుటకు దేశంలోని అన్ని ప్రాంతాలలో సంభవించే వాతావరణ ప్రభావాల మరియు వడగాలుల తీవ్రత గురించి ఎప్పటికప్పుడు ముందస్తుగా తెలియజేయడం, రోజువారీ ఉష్ణోగ్రత, గాలులు, తేమ పరిస్థితి గురించి అన్ని మాధ్యమాలలో హెచ్చరికలు చేయడం సకాలంలో ప్రజలకు తెలిపేదానికి ఆధునిక ఉపకరణాలను ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రాలకు ప్రత్యేకంగా నిధులు అందించకపోయినను, దేశం మొత్తానికి ఉపయోగపడే విధంగా కేంద్ర భూ శాస్త్ర శాఖ 'వాయు, వాతావరణ పరిశోధన, మోడలింగ్ పరిశీలన, సేవలు, వ్యవస్థల' పథకాన్ని అమలుచేయుచున్నదని, దీనివలన విపత్తుల గురించి సమాజానికి ముందుగా తెలపడం వలన వారికి సామాజిక, ఆర్థిక పర్యావరణ లాభాలు కలుగునని కేంద్ర మంత్రి తెలియజేశారని ఒంగోలు మాగుంట కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి ప్రకటన ద్వారా తెలియజేశారు.



## నాదెండ్ల మనోహర్ అక్రమ అరెస్ట్ సిగ్గుచేటు

ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కు లేదా?

జగన్‌రెడ్డికి త్వరలో గుణపాఠం తప్పదు

జనసేన ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జి షేక్ రియాజ్

12 లో...



11 లో...

## రైతులను అప్రమత్తం చేయడంలో ప్రభుత్వం విఫలం: ఏరాసు ప్రతాప్‌రెడ్డి, ఉగ్ర

# 'మార్పు' రాజకీయం











కొండపి, ఎస్‌ఎన్‌పాడు ఇన్‌ఛార్జిలుగా మంత్రులు సురేష్, నాగార్జున

అద్దంకి ఇన్‌చార్జ్‌గా హనుమారెడ్డి, వేమూరుకు వరికూటి

పార్టీలో అగ్గిరాజుకుందంటున్న నేతలు

గల్లంతైన ఆశావహుల ఆశలు

ఎమ్మెల్యే సుధాకర్, కృష్ణచైతన్య, మాదాసిలకు రాజకీయంగా తెర

పొమ్మనలేక పొగపెట్టారంటూ నేతల ఆగ్రహం

సొంత స్థానాలను వదులుకునేలా అధిష్టానం నిర్ణయంతో నాయకుల్లో అసంతృప్తి

ఎక్కడా కనిపించని ఎమ్మెల్యే బాలినేని మార్క్

ఉమ్మడి ప్రకాశం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అగ్గి రాజుకుంది.. వైకాపా అధిష్టానం అకస్మాత్తుగా నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లను మార్పు చేయడం అనేక మంది ఆశలు గల్లంతయ్యాయి. 2024 ఎన్నికల లక్ష్యంగా వైకాపా అధిష్టానం తీసుకున్న నిర్ణయాలు వైకాపా పునాదులు కదిలేలా ఉన్నాయని పార్టీ వర్గీయులు అంటున్నారు. ఎన్నో రోజులుగా నియోజకవర్గాలలో క్యాడర్‌ను కాపాడుకుంటూ వచ్చిన వారికి నేడు రిక్తహస్తంగా పరిస్థితి మారడం అందులోనూ ఎస్సీ రిజర్వుడు స్థానాలలో ఇన్‌ఛార్జిల మార్పు పార్టీకి గడ్డుపరిస్థితిగా వైకాపా శ్రేణులు భావిస్తున్నారు.

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

2024 ఎన్నికల్లో అసెంబ్లీ నియోజకవర్గాల మార్పుతోనే వైకాపాకు పూర్వ వైభవం వస్తుందని భావించిన అధిష్టానం ఉమ్మడి ప్రకాశంలో ఎస్సీ రిజర్వుడు స్థానాలలో ఇన్‌చార్జ్‌లను మార్పు చేసింది. అయితే ఈ పరిణామంపై గతకొన్ని రోజులుగా చర్చ జరుగుతున్నా కొందరు నాయకులు తమ నియోజకవర్గాల నుంచి బయటకు వెళ్లేందుకు సిద్ధంగా లేకపోయినప్పటికీ అధిష్టానం నిర్ణయంతో వారి రాజకీయ భవిష్యత్తు సంకటంగా మారింది. వైకాపా అధిష్టానం కొండెపి కొత్త ఇన్‌చార్జ్‌గా యర్రగొండపాలెం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను నియమించింది. కొండెపి ఇన్‌చార్జ్‌గా ఉన్న వరికూటి అశోక్‌బాబును వేమూరుకు ఇన్‌చార్జ్‌గా నియమించారు. ఇదే సమయంలో వేమూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి మేరుగ నాగార్జునను సంతనూతలపాడు ఇన్‌చార్జ్‌గా నియమించారు. ఉమ్మడి ప్రకాశంలోని రెండు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలకు మంత్రులను ఇన్‌చార్జ్‌గా నియమించడం ఈ రెండు స్థానాలపై ఆశలుపెట్టుకున్న వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. దీంతో పాటు అద్దంకి ఇన్‌చార్జ్‌గా హనుమారెడ్డిని వైకాపా ప్రకటించింది. ఇక్కడ ఇప్పటి వరకు బాధ్యతలు చూస్తూ వచ్చిన కృష్ణచైతన్య పరిస్థితి అయోమయంలో పడింది. మరో వైపు యర్రగొండపాలెంకు ఇన్‌చార్జ్‌ను ప్రకటించక పోయినా అక్కడ గుంటూరుకు చెందిన క్రిష్టినా లేక తాడిపత్రి చంద్రశేఖర్‌కు అవకాశం కల్పించే అవకాశాలు కనిపిన్నాయి.

### తారుమారైన ఆశలు

వైకాపా అధిష్టానం

మిగతా 3లో











## ఆర్థిక అండగా 'వైఎస్ఆర్ లా నేస్తం'

వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రారంభించిన సీఎం జగన్మోహన్‌రెడ్డి

లబ్ధిదారులకు బ్యాంకు అందజేసిన జేసీ శ్రీనివాసులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వృత్తిలో స్థిరపడటానికి ప్రభుత్వం అందజేస్తున్న 'వై.ఎస్.ఆర్ లా నేస్తం' యువ న్యాయవాదులకు ఎంతో ఉపయోగకరమని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రకాశం భవనం నుంచి జాయింట్ కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఆయన బ్యాంకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా లా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువ న్యాయవాదులు వృత్తిలో నిలదొక్కుకోవడానికి మూడేళ్లపాటు ప్రతి ఒక్కరికీ నెలకు రూ.5 వేల చొప్పున ఏడాదికి రూ.60 వేలను రెండు విడతలుగా నగదును వారి బ్యాంకు ఖాతాలలో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తున్నట్లు స్పష్టం చేశారు.





ప్రస్తుతం 189 మందికి ఈ ఏడాది జూలై నుంచి డిసెంబరు వరకు

మిగతా 3లో

## అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్తీకమాసం సందర్భంగా ఆదివారం జరిగిన అన్నసంతర్పణ కార్యక్రమానికి 3 క్వింటాళ్ల 50 కిలోల బియ్యాన్ని అందించిన గోపాళం లక్ష్మీనారాయణ జన్మదినాన్ని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా దుశ్శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు అఖండ ఫౌండేషన్ సభ్యులందరూ తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో చేజర్ల సతీష్, వంగపాటి శివ, సిహెచ్ నారాయణ బి సి టి, తిరుమల శెట్టి సాగర్, తోట గోపి, బాలు, ఉప్పల దీన్నే గోపి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె వాసికి ఓపెన్ మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డర్ కు స్వర్ణం

## ఇవియన్ కుమార్ కు ఓపెన్ మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డర్ స్వర్ణం పతకం



రేపల్లె, మేజర్‌న్యూస్:ఓపెన్ మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డర్ పోటీలలో రేపల్లె వాసి ఇ వి యన్ కుమార్ స్వర్ణం పతకం సాధించారు. విజయనగరం జిల్లా రాజాంలో జి.యం. ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో డిబిబిఏ అసోసియేషన్ నిర్వహించిన ఓపెన్ మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ 2023 పోటీల్లో 90 మంది పాల్గొ నగా పట్టణంకు చెందిన యువకుడు ప్రతిభ కనపర్చి స్వర్ణం పతకంను ఇవియన్ కుమార్ గెలుచుకున్నాడు. పట్టణంలోని తాలూకా ఎదురు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు పైన నెలకొల్పిన బీఆర్ఎస్ పర్ జిమ్ లో ట్రైనర్ భూపతి రాజేష్ పర్యవేక్షణ లో శిక్షణ పొందుతూ పోటీలలో పాల్గొన్న ఇ వి యన్ కుమార్ 60 కేజీల విభాగంలో ప్రథమ స్థానం కైవసం చేసుకొని స్వర్ణ పతక విజేతగా నిలిచారు . ఈ సందర్భం గా కుమార్ ను జిమ్ నిర్వహకులు శిక్షకులు భూపతి రాజేష్ అభినందనలు తెలుపుతూ భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థానం తెచ్చుకోవాలని కోరారు.

## వేపచెట్టుకు పాలు

### - పూజలు చేస్తున్న గ్రామస్తులు



నగరం, మేజర్‌న్యూస్ : వేపచెట్టుకు పాలు కారుతోంది ... వేపచెట్టుకు పాలు కారుతోందంటూ ప్రజలు తండోపతండాలుగా తరలివెళ్ళిన దృశ్యం సోమవారం ఇక్కడికి సమీపంలోని రాజవోలు శివారు పడమటపాలెం మురుగునీటి కాల్వ కట్టపై వున్న వేపచెట్టు చుట్టూ చేరిన వుదంతం ఈ ప్రాంతంలో వింతగా చోటుచేసికొంది. గ్రామస్తుల కథనం మేరకు గత మూడు రోజుల నుంచి నిరాటంకంగా పాలు కారుతూనే ఉన్నాయి. ఇది గమనించిన గ్రామస్తులు ఒక్కొక్కరుగా తరలి వెళ్ళి చూస్తున్నారు. ఈ వార్త దావానలంగా చుట్టుప్రక్కల గ్రామాలకు వ్యాపించటంతో ఇక్కడ పండుగ వాతావరణం చోటుచేసికొంది. కొందరైతే ఈ వేపపాలను బాటిళ్ళలో పట్టుకుని వెళ్తున్నారు. గ్రామానికి చెందిన యువిఎస్ఆర్ కృష్ణారావు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఈ వేపపాలను సేవించిన సుగరు పేషెంట్లకు తియ్యగాను, మామూలు ప్రజలకు చేదుగాను ఉన్నాయని చెప్పారు. ఈ వింత చూసేందుకు గ్రామస్తులు, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చి వేపచెట్టుకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. బ్రహ్మంగారి కాలజ్ఞానం ప్రకారం "వేపచెట్టుకు పాలు" కారుతాయని చెప్పిన మాటను ఇక్కడి ప్రజలు నెమరువేసుకొం టున్నారు.

# సమస్యల పరిష్కారం క్షేత్రస్థాయి నుంచి జరగాలి: కలెక్టర్ చామకూరి శ్రీధర్



బాపట్ల, మేజర్‌న్యూస్: స్పందన అర్జీలను అధికారులు నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశించారు. స్పందన కార్యక్రమం సోమవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను విన్నవించారు. తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నింటిని విచారించాలంటూ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.అర్జీదారులను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని అధికారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ సూచించారు స్పందనలో వచ్చే అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీల పరిష్కారంపై ఆర్డీవోలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు పారదర్శకంగా పని చేసినప్పుడే బాధితులైన ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. న్యాయం కోరుతూ వచ్చిన ప్రజలకు ఎలా మేలు చేయాలో ఆలోచించి మంచిగా పనిచేయాలని ఆయన చెప్పారు. మిగ్ జాం తుపాన్ తో దెబ్బతిన్న పంటల నష్టం అంచనాల సర్వే పక్కాగా ఉండాలని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. పంటల నష్టం అంచనాల సర్వేలో వి ఆర్ ఓ, వి ఆర్ ఏ లు పాల్గొనాలన్నారు. సర్వే ప్రక్రి యను ఈనెల 18వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. నష్టపోయిన రైతుల వివరాలను సచివాలయాల వద్ద ఈనెల 22వ తేదీ నాటికి ప్రదర్శించాలన్నారు. అభ్యం తరాల స్వీకరణ తదుపరి 26వ తేదీన తుది జాబితా విడుదల చేయాలన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడలు ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయన్నారు. ఆడుదాం ఆంధ్ర పోర్టల్ లో ఆసక్తిగల క్రీడాకారుల పేర్ల నమోదు వేగంగా చేపట్టాలన్నారు. క్రీడా సామాగ్రి పంపిణీ ఫోటోలను తక్షణమే వెబ్ సైట్ లో ఉంచాల న్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ జి.రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులపై సత్వరం స్పందించి భాదితులకు న్యాయం చేయాలి

### జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



బాపట్ల, మేజర్‌న్యూస్: స్పందన ఫిర్యాదులపై సత్వరం స్పందించి భాదితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను పరిష్కారించుటకు డిసెంబర్ 11న సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ స్పందన కార్యక్రమం నిర్వహించారు. స్పందన కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల యొక్క వ్రాతపూర్వక అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలు అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఫోన్ చేసి ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని,స్పందన ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ నిర్వహించిన స్పందన కార్యక్రమం కు మొత్తం 60 ఫిర్యాదులు వచ్చినవి అని తెలిపారు.ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, స్పందన సెల్ ఇన్స్పెక్టర్ మాలకొండయ్య, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయ వృత్తి ఒక గొప్ప వృత్తి: సంయుక్త కలెక్టర్ శ్రీధర్



బాపట్ల, మేజర్‌న్యూస్: న్యాయవాద వృత్తికి సమాజంలో గొప్ప విలువ ఉందని జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్నారు. అలాంటి వృత్తిని చేపట్టిన వారిని రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహిస్తుందన్నారు. వైఎస్ఆర్ లా నేస్తం ఆర్థిక సహాయం నగదు పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి సోమవారం బటన్ నొక్కి ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కలెక్టరేట్ లోని డి.ఆర్.సి. సమావేశ మందిరంలో జిల్లా సంయుక్త కలెక్టర్ లాంఛనంగా చేపట్టారు. జిల్లాలో లబ్ధిదారులైన జూనియర్ లాయర్లకు శాసన మండలి సభ్యులు పోతుల సునీత, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి తో కలసి చెక్కు రూపంలో ఆయన నగదును పంపిణీ చేశారు. చట్టాలను అవగాహన చేసుకుంటూ సమాజానికి మేలు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ అన్నారు. జిల్లాలో 66 మంది జూనియర్ లాయర్లకు రూ.16.50 లక్షల నగదును ప్రభుత్వం విడుదల చేసింద న్నారు. లా విద్యను అభ్యసించిన తదుపరి మూడేళ్ల వరకు ప్రతి నెల రూ.5 వేల నగదును లబ్ధిదారులకు ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. లాయర్లు మానవత దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. పౌరుల హక్కులు ఉల్లంఘనకు గురికాకుండా పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ సాధికా రత అధికారి జె. రాజదిబోరా, జూనియర్ లాయర్లు పాల్గొన్నారు.

## తెలుగు సాంఘిక నాటకం పరిణామ క్రమం: కె.ఎస్. టి. సాయి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: నాటకం రంగస్థలం మీద ప్రదర్శించినప్పుడు మాత్రమే ఆ నాటక రచనకు పరిపూర్ణత లభిస్తుందని ప్రముఖ రంగస్థల మరియు సినిమా నటులు దర్శకులు కే.ఎస్.టి. సాయి అన్నారు. బాపట్ల పట్టణం రోటరీ కళ్యాణ మండపంలో ప్రముఖ పద్య కవి అచ్యుతతుని శంభు ప్రసాద్ రచించిన సాధ్వి సుకన్య పౌరాణిక పద్య నాటక పుస్తక ఆవిష్కరణ సభలో ఆ నాటకాన్ని అంకితం తీసుకున్న సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ పౌరాణిక నాటక ప్రదర్శనలు ఖర్చుతో కూడుకున్నవని, అయినప్పటికీ నేటికీ కూడా అనేకమంది నటులు కళాకారులు ఈ పౌరాణిక నాటకాల ప్రదర్శనకు సిద్ధంగా ఉన్నారని, ఈ నాటకాల ప్రదర్శనలకు నాటక సమాజాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నాటకం సజీవ కళ అని, దానిని ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తూనే ఉంటారని అన్నారు. ఈ నాటకం రంగస్థలం మీద ప్రదర్శించేందుకు కృషి చేయాలని అందుకు తన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ముఖ్య అతిధి,ఆవిష్కర్తగా పాల్గొన్న అప్పాజోస్యుల. సత్యనారాయణ పుస్తకాన్ని ఆవిష్కరించి, నూరేళ్ల రంగస్థల నాటక చరిత్రను విశ్లేషించారు. ప్రముఖ కవి నందిరాజు విజయకుమార్ ఈ పుస్తకం గురించి విశ్లేషించగా బాపట్ల జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు తిమ్మన శ్యాంసుందర్ సభకు అధ్యక్షత వహించారు. ప్రముఖ పద్య కవి పోలాసం వీరాంజనేయులు సభా కార్యక్రమాన్ని నిర్వహించగా భాగీ కృష్ణమూర్తి ప్రార్థనా గీతాన్ని ఆలపించారు. నాటకాభిమానులు రచయితలు పుస్తక రచయిత శంభు ప్రసాద్ మరియు కె ఎస్ టి సాయి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీరం సుందర రావు,వంగర శ్రీధర్, బత్తుల బ్రహ్మారెడ్డి, షేక్ బాబావలి, కౌండిన్య, శాంతారాం, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్నం జన్మదిన వేడుకల్లో తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం కాపు కళ్యాణ మండపం లో జరిగిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ జన్మదిన వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివ రావు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో సీనియర్ మాజీ సైనికులు సుంకర శేషగిరి రావు, తోట దుర్గారావు, సిహెచ్ వి కృష్ణా రావు, పసుపులేటి ప్రసాద్, టి రుఖమద రావు మొదలగు వారు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం



నగరం, మేజర్‌న్యూస్ : మిచౌంగ్ తుఫాను కారణంగా ఈ ప్రాంత రైతాంగం తీవ్రంగా నష్టపోయారని, వారందరికీ పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందించేందుకు అధికారులు సహకరించాలని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య కోరారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ వ్యవసాయ అసిస్టెంట్లు, గ్రామ రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ, రెవెన్యూ సిబ్బంది పంట భూములు సందర్శించి తుఫాను వల్ల దెబ్బతిన్న రైతుల పంట నష్టపరిహార జాబితా రూపొందించాలన్నారు. నష్టపరిహార జాబితా తయారీలో అధికారులు ఎలాంటి అవకతవకలకు పాల్పడరాదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మండల తహశీల్దారు ఎం. ప్రమీల, వ్యవసాయాధికారి వేమూరి రమేష్ బాబు, ఎంపీడీఓ ఎంకె చక్రపాణిప్రసాద్, సలహా మండలి చైర్మన్ తాడివాక అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి వారి నగరోత్సవం నేడే

బాపట్ల టౌన్ మేజర్ న్యూస్ బాపట్ల పట్టణం సోమేశ్వర స్వా మి వారి దేవస్థానం నుండి మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు కన్నుల పండుగగ, మంగళకరమైన సన్నా యి వాయిద్యములతోనూ, కనక తప్పెట్ల తోను,వివిధ దేవత మూర్తుల వేషము ల తో, జ్యోతులతో పిల్లలు, బాణసం చాతో అంగరంగ వైభవముగా బయ లుదేరి మహాత్మా గాంధీ రోడ్ లోని శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానమునకు చేరుకొని అక్కడనుండి ఆరు గంటలకు అయ్యప్ప స్వామి వారి నవరోత్సవం బయలు దేరును. ఇది అయ్యప్ప భక్తుల ఉత్సవము, స్వామి వారి నగరోత్సవం అను దీక్షతో దీక్షాపరులు అయ్యప్ప భక్తులు, బాపట్ల ప్రజలు అందరూ నగరోత్సవములో పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.దేవస్థానం మేనేజ్మెంట్ గురు స్వామి రామగిరి వెంకటేశ్వరరావు, అయ్యప్ప దీపక్, పారేపల్లి చంద్ర, గోపాలం రామస్వామి, శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు గేటు పెట్టలేని పాలకులెందుకు...?



**పాలకుల నిర్లక్ష్యంతో గుండ్లకమ్మ గేట్లు గల్లంతు**

**ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ బృందం**

**ప్రభుత్వ నిర్లక్ష్య తీరుపై ఈదా, శ్రీపతి ఆగ్రహం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటు ఊడిపోయి అనేక గేట్లు తుప్పు పట్టిపోతున్న పట్టించుకోకుండా అంతకంటే తుప్పు పట్టి పోయిన అధికార పార్టీ ఎమ్మెల్యేల బుర్రలు అనేక క్యూసెక్కుల నీళ్లు సముద్రపాలవుతున్నందుకు నిరసనగా ప్రాజెక్టు పైన కూర్చొని నిరసన తెలిపిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఈద సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరంలో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిసి కూడా ప్రాజెక్టులో ఉన్న నీటిని కూడా కాపాడుకోలేని దద్దమ్మ మంత్రులు ఎమ్మెల్యేలు ఒకవైపు ముఖ్యమంత్రి బొట్టు బొట్టుని ఒడిసి పట్టుకోవాలని సొల్లు కబుర్లు చెబుతున్నాడని ప్రాజెక్టు గేట్లు గత సంవత్సరం నుండి ఊడిపోతుంటే కనీసం పట్టించుకోలేని ముఖ్యమంత్రి మంత్రులు వలన ఆయకట్టులో రైతులు నష్టపోయారని ఒంగోలుకి తాగునీటి ఎద్దడి చలికాలంలోనే వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ మాట్లాడుతూ గేట్లు ప్రమాదంలో ఉన్నాయని తెలిసి కూడా తుప్పుబట్టి ఉన్నాయని తెలిసి కూడా జిల్లా మంత్రులు చోద్యం చూస్తున్నారని నిన్న ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని విలేకరులు ఈ విషయం అడిగితే తాను సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని ఐదు కోట్ల రూపాయలు మరమ్మత్తులకు విడుదల అయ్యాయని కానీ గుత్తిందారులు ముందుకు రావటం లేదని మంత్రి ఎమ్మెల్యేకి తెలిపారని ఇలాంటి బాధ్యత లేని ప్రకటనలు ఇస్తూ ఆ పార్టీ గెలుస్తుంది ఈపార్టీ గెలుస్తుంది అని బెట్టింగులు పెట్టుకుంటూ కాలం వెళ్ళదియ్యడం ఒంగోలు ప్రజలకు దాహార్తి తీర్చే గుండ్లకమ్మ ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొట్లూరు కొండారెడ్డి, కాంగ్రెస్ నాయకులు జావిద్ అన్వర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు దేవరపల్లి సుబ్బారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే రసూల్, గాలి వెంకటరామిరెడ్డి, బొగ్గు రామిరెడ్డి, డీకే మస్తాన్, మోషే, పిల్లి వెంకటేశ్వరరెడ్డి, సొంటి శ్రీనివాసరెడ్డి, లీగల్‌సెల్ అధ్యక్షులు వెంకట్రావు,నజీరుద్దీన్, కాశయ్య, కొండయ్య, నేతి బాబురావు, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్‌లో ప్రారంభమైన అటల్ ఫ్యాకల్టి డెవలప్మెంట్ ప్రోగ్రామ్



వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి, ఎ.ఐ సి.టి.ఇ. వారి సహకారంతో ఈనెల 11 నుండి 16 వరకు అధ్యాపకుల కు, ఫ్యాకల్టి డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభించినట్లు, కళాశాల కరస్పాండెంట్ ఎస్. లక్ష్మణరావు తెలిపారు.ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేష న్ వారి సహకారంతో డిసెంబర్ 11 నుండి 16 వరకు, అధ్యాపకులకు ఎలక్ట్రిల్ అండ్ ఎలక్ట్రా నిక్స్ ఇంజనీరింగ్ విభాగం (ఇ.ఇ.ఇ) వారి ఆధ్వర్యంలో ఫ్యాకల్టి డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను ప్రారంభించినట్లు కళాశాల ప్రధానోధ్యాపకులు డాక్టర్ మొయిద వేణుగోపాలరావు తెలిపారు. పవర్ కన్వర్టర్స్ అండ్ కంట్రోల్ టెక్నిక్స్ ఇన్ మైక్రో గ్రిడ్స్ అండ్ ఎలక్ట్రికల్ వెహికల్స్ పై, ఫ్యాకల్టి డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను నిర్వహిస్తున్నట్లు, ఇ.ఇ.ఇ విభాగాధిపతి, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ యస్.వి.డి అనిల్ కుమార్ తెలిపారు. మొదటి రోజు ఏపీ యస్.ఆర్.యమ్ యూనివర్సిటి నుండి డాక్టర్ సత్యవీర్ సింగ్ పాల్గొని, మ్యాథమాటిక్స్ మోడలింగ్ ఆఫ్ మైక్రో గ్రిడ్స్ గురించి అధ్యాపకులకు అవగాహ న కల్పించారు.సాయంత్రం విజయవాడ పి.వి.పి సిద్ధార్థ ఇంజ నీరింగ్ కళాశాల నుంచి డాక్టర్. యమ్.వి.రమేష్ పాల్గొని, యన్ ఒవర్ వ్యూ ఆఫ్ ఎలక్ట్రికల్ వెహికల్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ తులసి నరసింహ ప్రసాద్ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు.

## ఘనంగా ప్రభుత్వ ఉద్యోగుల సలహాదారులు చంద్రశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ :రాష్ట్రంలో భరోసా లేని అనేక క్యాడర్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి చొరవ చూపిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సలహాదారులు యన్. చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు నేడు రాష్ట్ర సచివాలయంలో ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వినుకొండ రాజారావు, కొండపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకురాలు, కే. పద్మ సిపిడబ్ల్యూఎస్ స్కీమ్ లీడర్లు రాయుడు శ్రీనివాస్, మల్లేశ్వరరావు,చిరంజీవి, తదితరులు ఘనంగా యన్ చంద్రశేఖర్ రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పడవ తిరగబడి వ్యక్తి మృతి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: చేపల వేటకు వెళ్లి పడవ తిరగబడటంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని మల్లవరం గుండ్లకమ్మ డ్యాంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీకాంత్ కథనం ప్రకారం అన్నంగి గ్రామానికి చెందిన తుపాకులు శేషయ్య (43) గుండ్లకమ్మ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నిల్వ ఉన్న ఏరియాలో చేపలు పట్టేందుకు వెళ్ళగా ప్రమాదవశాత్తు పడవ తిరగబడి శేషయ్య మృతి చెందాడు. స్థానికులు మృతదేహాన్ని బయటకు తీశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## విశాలాంధ్ర సాహిత్య సేవలు అభినందనీయం

**పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన బ్రహ్మానంద రెడ్డి**



పామూరు, మేజర్‌న్యూస్: సమాజంలో జరుగుతున్న మార్పులపై అవగాహన పెంచుకునేందుకు పుస్తక పఠనం దోహదమవుతుందని ఇటువంటి పరిస్థితులలో పాఠకులకు విశాలాంధ్ర సాహిత్య సేవలు నెల కొల్పడం ఎంతో అభినందనీయమని పట్టణ మేజర్ పంచాయతీ కార్యదర్శి వి. బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో విశాలాంధ్ర బుక్ హౌస్ పుస్తక ప్రదర్శనను సిపిఐ నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్‌డి మౌలాలి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, సిపిఐ నాయకులు రాగిపాటి సూరిబాబు, రమణారెడ్డి, మహేష్, ప్రసాద్, సత్తార్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రైతు నాయకులపై కక్ష సాధింపు చర్యలను ఆపాలి

**కేంద్రం రైతాంగానికి ఇచ్చిన రాతపూర్వక హామీలను అమలు చేయాలి**

**సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు**

**'స్పందన'లో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు వినతి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: జాతీయ రైతు నాయకులకు కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా, వారిపై నిర్బంధం విధించటం నమ్మకద్రోహం అని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో జాతీయ రైతు నాయకులపై నిర్బంధాన్ని ఆపాలని కోరుతూ కలెక్టర్ స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చుండూరి రంగారావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం అనేకమంది సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ నాయకులపై అన్యాయంగా, ఉద్దేశపూర్వకంగా, నేర పూరిత కేసుల్లో ఇరికిస్తు, అవమానానికి, ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎన్. నాగరాజు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి, ఏఐకేకేఎస్ జిల్లా కార్యదర్శి బి. సుబ్బారావు,, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్. లలిత కుమారి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు ఎల్. ఆంజనేయులు, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావాలి సుధాకర్ రావు, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఆర్ మోహన్, తెలుగు రైతు నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## 'మార్పు' రాజకీయం

**మొదటి పేజీ తరువాయి** రాష్ట్రంలోని 11 నియోజకవర్గాలకు కొత్త ఇన్‌చార్జ్‌లను నియమించడంతో ఆశావహుల ఆశలు తారుమారయ్యాయి. ఉమ్మడి ప్రకాశం, బాపట్ల జిల్లాలో అద్దంకి, సంతనూతలపాడు, కొండపి, వేమూరు నియోజకవర్గాల నుంచి పోటీ చేయాలని ఇప్పటి వరకు భావిస్తూ వచ్చిన వారి పరిస్థితి ఘోరంగా మారింది. అద్దంకికి హనుమారెడ్డిని ఇన్‌చార్జ్‌గా నియమించడంతో అక్కడ ఇప్పటి వరకు బాధ్యతలు చూసిన కృష్ణ చైతన్య పరిస్థితి అయోమయంలో పడింది. సంతనూతలపాడుకు మేరుగ నాగార్జునను నియమించడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే సుధాకర్‌బాబుకు రాజకీయంగా గ్రహణమే అని చెప్పవచ్చు. కొండపి నియోజకవర్గంలో పోటీకి మాదాసి వెంకయ్య, వరికూటి అశోక్‌బాబు బాటలు వేసుకున్నారు. కానీ కొత్తఇన్‌చార్జ్‌గా ఆదిమూలపు సురేష్‌ను నియమించడంతో మాదాసి వెంకయ్య పరిస్థితికి రాజకీయంగా తెరపడిపోయింది. వరికూటిని వేమూరు ఇన్ చార్జ్‌గా నియమించడంతో ఆయనలో ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి.

### పట్టుకోల్పోయిన బాలినేని..

వైకాపా అధిష్టానం చేపట్టిన మార్పులలో ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి చెక్ పెట్టినట్లుగా పరిస్థితి కనిపిస్తుంది. తొలి నుంచి బాలినేనికి అద్దంకి, సంతనూతలపాడు, కొండపి నియోజకవర్గాలలోని నేతలతో అవినాభావ సంబంధాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గాలలోని నేతలు సైతం బాలినేని తమకు అండగా ఉంటారని భావిస్తూ బాలినేని సూచనల మేరకు నడుచుకోవడం జరుగుతుంది. కానీ ప్రస్తుతం ఇన్‌చార్జ్‌ల మార్పులో బాలినేని ప్రమేయం లేకుండా మార్పు జరిగినట్లు స్పష్టమౌతుంది. బాలినేని కి సన్నిహితంగా ఉండే ఎస్‌ఎన్‌పాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు, కొండెపి మాజీ ఇన్‌చార్జ్ మాదాసి వెంకయ్యలకు ఇక పోటీచేసే అవకాశం లేదనేది స్పష్టమవుతోంది.

## ఆర్థిక అండగా 'వైఎస్‌ఆర్ లా నేస్తం'

**మొదటి పేజీ తరువాయి** ఒక్కొక్కరికి రూ.30 వేల చొప్పన మొత్తం రూ56,70,000 లు ప్రభుత్వం విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ లబ్ధిదారులలో ఎస్.సి.లు 34 మంది, ఎస్.టి.లు 11, బి.సి.లు 64, ఓ.సి.లు 80 మంది ఉన్నారన్నారు. ఈ పథకం ద్వారా ప్రకాశం జిల్లాలో ఇప్పటి వరకు 382 మందికి లబ్ధికలిగినట్లు ఆయన వివరించారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని మొదటి మూడు సంవత్సరాలలో వారు వృత్తిలో నిలదొక్కుకోవడా నికి పడే కష్టాన్ని గుర్తించి దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ పథకాన్ని ప్రారం భించినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని యువ లాయర్లు ఉపయోగించుకుని మంచి న్యాయవాదులుగా ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

**ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు: లబ్ధిదారు లక్ష్మీవైదేహి**

మాది ఒంగోలు. నేను తిరుపతి పద్మావతి మహిళా యూనివర్శిటీలో ఈ ఏడాది లా కోర్సు పూర్తి చేశాను. న్యాయవాద వృత్తిలో నిలదొక్కుకునేందుకు కనీసం మూడేళ్లయినా పడుతుంది. అప్పటి వరకు మా ఆర్థిక అవసరాలకోసం తల్లిదండ్రులపైనే ఆధారపడాల్సి ఉంటుంది. ఈ పరిస్థితిని గుర్తించి తల్లిదండ్రులకు భారం కాకుండా మాలాంటి వారికి ఉపయోగపడేలా ఈ పథకాన్ని ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు.

## దేశాయిపేట 4 సచివాలయంలో ' వై ఎపి నీడ్స్ జగన్'



వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గ శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి, చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు వేటపాలెం మండలం దేశాయిపేట-4 సచివాలయం పరిధిలో జరిగిన రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ కి జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఓ కాశీ విశ్వనాథ్, ఏపీఎం శ్రీనివాసులు, రామన్నపేట సర్పంచ్ కందేటి రమణ, ఉప సర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, వేటపాలెం మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు,జేసీఎస్ మండల ఇన్చార్జ్ లేళ్ల శ్రీధర్, జిల్లావ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, మహిళా అధ్యక్షురాలు సీత మహాలక్ష్మి, కట్టా జార్జ్ సామ్యేల్, దంతం హనుమంతు, షేక్ ఖాదర్, పృధ్వీ చంద్ర మోహన్, జమ్మి ప్రసాద్ రెడ్డి, వేటగిరి సంజీవరావు, ఆవుల అశోక్, అందే కృష్ణ, షేక్ హాలీ, లేళ్ల భాస్కరరావు, మధుర రవి, గవిని రమేష్, బుద్ది రవి, అందే రాజేష్, మార్పు బాలయేసు, కాటకూరి భరత్, సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు వెంటనే నివేశస్థలాలను చూపించాలి

కంభం, మేజర్‌న్యూస్: కంభం గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 250 మందికి పైగా లబ్ధిదారులకు పట్టాలు మంజూరు చేసి ఉన్నారు. అయితే రెండు సంవత్సరాలు గడుస్తున్నా కానీ వారికి ఇప్పటివరకు నివేశ స్థలాలను చూపించలేదు. అందువలన వెంటనే అధికారులు స్పందించి నివేశ స్థలాలు చూపించాలని కంభం పంచాయతీ ఏడో వార్డు మెంబర్ టిడిపి నాయకుడు అత్తర్ షేక్ హుస్సేన్ దాదా సోమవారం గ్రీవెన్స్‌లో తహసీల్దారుకువినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ మెంబర్ బి.వెంకటేశ్వర్లు, ఐదో వార్డ్ మెంబర్ షేక్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## కాపు కులస్తుల మధ్య విభేదాలు సృష్టిస్తున్న ఎంపీ మోపిదేవి

- కాపులపై మోపిదేవి కపట ప్రేమ
- ఓట్ల రాజకీయం కోసమే వైసీపీ కాపు సమారాదన
- మోపిదేవి వ్యాఖ్యలపై భగ్గుమన్న టిడిపి, జనసేన కాపు నేతలు



రేపల్లె, మేజర్‌న్యూస్: కాపు కులస్తుల మధ్య విభేదాలు సృష్టిస్తూ రాజకీయంగా లబ్ధి పొందాలని కాపులపై ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని టీడీపీ జనసేన కాపు నేతలు విమర్శించారు. టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షులు రామాంజనేయులు, జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ మాట్లాడుతూ ఇటీవల పట్టణంలో వైసీపీ కాపు నాయకులు ఏర్పాటు చేసిన వన సమారాధన లో మోపిదేవి వెంకటరమణ రావు చేసిన వ్యాఖ్యలు ఓట్ల రాజకీయంలో భాగమని ఆరోపించారు. కాపు సామాజిక వర్గానికి మేలు చేశానని మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. కాపులందరినీ ఒక్కతాటిపై ఉండకుండా ప్రతి గ్రామంలో రెండు వర్గాలను సృష్టించిన నాయకుడు మోపిదేవి అని విమర్శించారు. మోపిదేవి వెంకటరమణ నాయుడుగా కొనసాగుతానని మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. జనసేన టిడిపి పొత్తు కుదిరిన వెంటనే కాపు సామాజిక వర్గం గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. నిజాంపట్నం ఎంపీపీ కాపులకు ఇవ్వాల్సి ఉండగా తన కుటుంబ సభ్యులకి ఇవ్వటం కాపులను వంచించటం కాదా అన్నారు. మోపిదేవి వెంట కాపులున్నారు అనుకోవటం అవివేకమని, పార్టీలు వేరైనా కాపులంతా ఒక్కటేనని స్పష్టంచేశారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.నా రాజకీయ గురువుని చెప్పుకుంటున్న సింగం బసవపున్నయ్య విగ్రహం ఎందుకు ఏర్పుటు చేయలేదని ప్రశ్నించారు. టీడీపీ జనసేన కూటమితో ప్రభుత్వం మారుతుందని గ్రహించి ఓట్ల రాజకీయం కోసం హడావిడిగా వంగవీటి మోహన రంగా విగ్రహం ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. కాపు గ్రామాల్లో రోడ్లు లేవు, మౌలిక సదుపాయాలు లేవన్నారు. కాపులకు కనీసం మున్సిపల్ వైస్ ఛైర్మన్ పదవి కూడా ఇవ్వలేని మీరు కాపులను ఉద్ధరిస్తున్నానని చెప్పటం హాస్యాస్పదం అన్నారు. మోపిదేవికి కాపులపై శిత్తశుద్ధి ఉంటే కాపు యువత పై పెట్టించిన అక్రమ అట్రాసిటీ కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. తన రాజకీయ జీవితానికి పునాదులు వేసిన సింగం బసవన్నయ్య ఫోటోకు కనీసం దండ వేయడం కూడా మర్చిపోయి కాపులంతా తమ వెంట ఉన్నారని చెప్పటం విచారకరమన్నారు. కాపు వన సమారాధనలో ఏర్పాటు చేసే ముందు రేపల్లె ప్రాంతంలో ఉన్న ప్రముఖ రాజకీయ నాయకులు రాజకీయ కాపు నేత అంబటి రాంబాబును ఆహ్వానించకపోవడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. 2004-2009 సంవత్సరాలలో మోపిదేవి అధికారంలో ఉన్నప్పుడు ఎందరో కాపు ఉద్యోగులను వేధింపులకు గురిచేసి జిల్లాలు దాటిన పోస్టింగులు ఇవ్వకుండా వేధించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో టీడీపీ జనసేన నాయకులు కమతం శివ గూడవల్లి బాబురావు రేపల్లె సురేష్ దేవగిరి రవి వడ్డీ లక్ష్మాజీ పూషాడపు కుమార స్వామి,రేపల్లె జానకిరామయ్య,పరిసా పవన్ కళ్యాణ్, పూర్ణచంద్రరావు,తదితరులు పాల్గొన్నారు.

### పరిశీలనలో ఏవో సునీత



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు మిచౌంగ్ తుఫాను కారణంగా దెబ్బతిన్న వరి పంట పొలాలను సోమవారం నుంచి డిసెంబర్ 18వ తేదీ వరకు పరిశీలించి నమోదు చేసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సునీత తెలియజేశారు.ఈ సందర్భంగా పొలాలను పరిశీలిస్తూ ఆమె రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వాదేశాల మేరకు,వ్యవసాయ శాఖ సిబ్బంది,వీఆర్వోలు, గ్రామాల్లో పర్యటించి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి రైతు జాబితా తయారు చేయడం జరుగుతుందన్నారు.అందుకు సంబంధించి ప్రభుత్వం నిబంధనలు రూపొందించిందని దానికి అనుగుణంగా నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు.రైతులందరూ,రైతు భరోసా కేంద్రాల్లో,వీఆర్వోలను సంప్రదించి,తమ పంట పొలాలు చూపించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు.

### దళితులపై టిడిపి దాడి హేయమైన చర్య



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: దళితులపై టిడిపి అగ్రవర్ణాల దాడి హేయమైన చర్య అని వేమూరు మండలప్రజా పరిషత్ అధ్యక్షులు యల్లమాటి మోహనరావు తీవ్రంగా ఖండించారు.సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పర్యటన సందర్భంగా తెలుగుదేశం పార్టీ చెందిన అగ్రవర్ణాలవారు, మూల్పూరు దళితులపై దాడి చేశారన్నారు.ప్రశాంత వాతావరణంగా ఉండే వేమూరు నియోజకవర్గంలో చంద్ర బాబు పర్యటన కులాల మధ్య తగవులు పెట్టిందని విమర్శించారు.ఎస్సీ నియోజకవర్గం వేమూరులో తెలుగుదేశం పార్టీ అగ్రవర్ణాలు తమ ఆధిపత్యాన్ని చూపిం చాలనుకుంటున్నాయని,ఇటువంటి పరిణామాలు సముచితం కాదన్నారు తక్షణం దళితులపై దాడులు చేసిన వారిపై కేసు నమోదు చేసి,దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆయనతోపాటు వైసిపి నాయకులు దున్న మేరీస్ బాబు,జ్యోతి బాబు,యాకోబు తదితరులు న్నారు.

### ఆడుదాం ఆంధ్ర పేరుతో సంబరాలు

**- ఎంపీపీ రమణ మహాలక్ష్మి**



వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: ఆడుదాం ఆంధ్ర పేరుతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆటల పోటీల్లో భాగంగా మండలంలోని సచివాలయాల పరిధిలో ఈనెల 15 నుండి ఆడుదాం ఆంధ్ర పేరుతో ఆటలు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ రామన మహాలక్ష్మి తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై వాలంటీర్స్‌కు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ తాతపూడి సుకుమార్ పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పాడుదాం ఆంధ్ర పేరుతో క్రీడా పోటీలు నిర్వహించాలన్న సీఎం జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. 15 ఏళ్లకు పైబడిన వారందరూ ఈ పోటీల్లో పాల్గొనాలని తెలిపారు యువత తమ ప్రతిభను గుర్తించుకునేందుకు ఇది మంచి అవకాశం అని తెలిపారు. అనంతరం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై వాలంటీర్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామన తిరుపతి రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రామిరెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుమారుని వైద్య, విద్య కోసం సాయం



కంభం, మేజర్‌న్యూస్: పేదరికం చదువులకు అడ్డు రాకూడదనే ముఖ్య ఉద్దేశంతో గుంటూరు వైద్య కళాశాల నందు ఉన్నతమైన వైద్య విద్యను అభ్యసిస్తున్న కంభం పట్టణం కందులాపురం గ్రామానికి చెందిన చౌడూరి నాగిరెడ్డి, వెంకట సుబ్బమ్మ కుమారుడు చౌడూరి రాజేశ్వర రెడ్డిని ప్రోత్సహిస్తూ, వారి చదువులకు ఉపయోగపడే విధంగా వైద్య వృత్తికి సంబంధించిన అన్ని సాఫ్ట్ వేర్లు వున్న ఖరీదైన లాప్ టాప్‌ను కందుల ఓబుల రెడ్డి హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ కందుల గౌతమ్ నాగిరెడ్డి ఆర్థిక సహకారములతో అందజేయడం జరిగింది. ఆదివారం రోజున జరిగిన యోగి వేమన రెడ్ల సంక్షేమ సంఘ వనభోజన కార్యక్రమంలో వైద్య విద్యార్థి రాజేశ్వర్ రెడ్డికి ఈ లాప్ టాప్ బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సంఘం అధ్యక్షులైన పిచ్చి రెడ్డి ప్రోత్సాహంతో నిర్వహించడం జరిగింది. ఇప్పటికే నలుగురు విద్యార్థులకు కాలేజి, హాస్టల్ ఫీజులు కూడా కందుల ఓబుల రెడ్డి ట్రస్ట్ తరపున డాక్టర్ కందుల గౌతమ్ రెడ్డి అందజేస్తున్నారని తెలియజేశారు. తండ్రి అకాలమరణంతో ఫీజులు కట్టడానికి ఇబ్బందులు పడుతున్న మనప్రాంతాని చెందిన రంగరాయ మెడికల్ కాలేజి వైద్య విద్యార్థినికి ఆర్థిక సహకారం అందించి మొత్తం కాలేజీ, హాస్టల్ ఫీజులు కట్టడం జరిగిందని డాక్టర్ గౌతమ్ రెడ్డి తెలియ జేశారు. ఉన్నతమైన వైద్య విద్యను అభ్యసించి వెనుక బడిన పశ్చిమ ప్రాంతానికి ఉపయోగపడాలని పేదలకు సేవ చేయాలని వైద్య విద్యార్థులను గౌతమ్ రెడ్డి కోరడం జరిగింది. భవిష్యత్తులో కూడా పేద విద్యార్థులను ప్రోత్సహిస్తామని కందుల ఓబుల రెడ్డి జ్ఞాపకార్థం మరింత చేయూత అందజేస్తామని గౌతమ్ రెడ్డి తెలిపారు.

## ఆర్‌జేఎస్‌టి కాలనీలో ఉచిత మెడికల్ శిబిరం



మార్టూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న ఆర్.జె.ఎస్.టీ కాలనీలో డాక్టర్ వీర్నపాటి శ్రీనివాసరావు పిఎంపి సహకారంతో మెడికల్ క్యాంపు నిర్వహించి రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారు ఉచిత మందులు పంపిణీ చేశారు. అనంతరం అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ కాలనీలో ఎక్కువమంది జ్వరాలతో బాధపడుతున్నారని మా దృష్టికి వచ్చింది అన్నారు. ఈ ప్రాంత ప్రజలు నిరుపేదలైనందున రోటరీ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మద్దుమాల కోటేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, కోశాధికారి చెరుకూరి నాగేశ్వరరావు, ఫాస్ట్ ప్రెసిడెంట్స్ జాష్టి సాంబశివరావు, చెన్నుపాటి బసవరాములు, రొటేరియన్స్ మాదాల సాంబశివరావు, అలపర్తి శ్రీనివాసరావు, మోటుపల్లి అంకయ్య, కొర్రపాటి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

### ఆడుదాం ఆంధ్రపై ప్రత్యేక సమావేశం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని సచివాలయాల పరిధిలో ఈ నెల 15 నుండి జరగనున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాతపూడి సుకుమార్ అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారి, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం కావలసిన సదుపాయాల గురించి ఆన్లైన్ స్కోర్ ఎలా నమోదు చేయాలో అనేదానిపై సచివాలయ పరిధిలో ఉన్న వాలంటీర్స్‌కు రెండు రోజుల శిక్షణ కార్యక్రమంపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఎలా నిర్వహించాలి అనే దానిపై సచివాలయం వారిగా కమిటీలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంత ంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, విద్యాశాఖ అధికారి రామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక చట్టము యాక్టు 27 ను రద్దు చెయ్యాలి: న్యాయవాదుల డిమాండ్



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు ఒక క్రొత్త చట్టము ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు 27/22 రద్దు చెయ్యాలని న్యాయవాదులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. తొలుత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసన వెంకట గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన ప్రజా వ్యతిరేక చట్టము ల్యాండ్ టైటిలింగ్ యాక్టును వెంటనే రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. సదరు చట్టమునకు సంబంధించిన విషయాలు న్యాయ నిపుణులతో సంప్రదించకుండా ప్రజాభిప్రా యము తీసుకోకుండా రహస్యముగా అమలు చేయ టాన్ని తప్పు పట్టారు.ప్రజల స్థిరాస్తుల విషయ ములో తగాదాలు ఏర్పడి నప్పుడు తగాదాలు పరిష్కరించు అధికారము సివిల్ కోర్టుల పరిధి నుంచి తప్పించి ప్రభుత్వముచే ఏర్పాటు కానున్న జిల్లా స్థాయి ట్రిబ్యునల్కు ఆధికారములు బదలీ చేయడం ఏమిటని ప్రశ్నించారు.ట్రిబ్యునల్ ఉత్తర్వులపై సివిల్ కోర్టు పరిదిని తప్పించి నేరుగా హైకోర్టుకు అప్పీలు అధికా రాలు ఇవ్వటం వ్యయ ప్రయాసలతో కూడుకున్నది చెప్పారు. ట్రిబ్యునల్ చైర్మన్ గా రెవెన్యూ అధికారిని నియమించే అవకాశము ఉందన్నారు. సదరు తగా దాలు పరిష్కరించుకొనుటకు ప్రస్తుతము అమలు లోవున్న చట్టములతో సంబంధము లేకుండా సహజ న్యాయ సూత్రాల ఆధారముగా తీర్పులు ఇవ్వడము జరుగుతుందని చెప్పారు సదరు సహజ న్యాయ సూత్రములను పరిగణలోనికి తీసుకురావ డానికి ఏలాంటి న్యాయ చట్టములను రూపొందించి ఉండలేదు. సదరు తీర్పులు రెవెన్యూ అధికారుల విచక్షణ మీద ఆధారపడే అవకాశము ఉన్నదని. సదరు చట్టము తేవడానికి ముఖ్య ఉద్దేశము ప్రజల స్థిరాస్థి హక్కు లను న్యాయ వ్యవస్థ పరిధి నుండి తొలగించి రాజకీ య కబంధ హస్తములలోనికి తీసుకోవటానికి అవకా శము ఉందన్నారు. ప్రజానీకము, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, రైతు సంఘా లు, అందరూ తమ రాజ్యాంగ పరమైన హక్కులను కాపాడుకొనుటకు క్రొత్త చట్టమును రద్దు చేసేంతవరకు పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఆరోపణలపై ఖాజీ నాయబ్‌రసూల్‌పై విచారణ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తహసిల్దార్ ఆఫీస్ కార్యాలయంలో తహసిల్దార్ సమక్షంలో గిద్దలూరు ప్రభుత్వ ఖాజీ నాయబ్ రసూల్‌నీ పిలిపించి అతనిపై వచ్చిన ఆరోపణలపై విచారించిన ప్రకాశం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ సునీల్ కన్నా విచారణ ముగిసిన తరువాత గిద్దలూరులో ఉన్న ఉర్దూ అకాడమీని సందర్శించి అక్కడ ఉన్న కంప్యూటర్లను గురించి తెలుసుకొని సిబ్బందితో ఎన్ని బ్యాచిలు ఎగ్జామ్స్ రాశారని వారు ఇప్పుడు ఏమి చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.

## పట్టణ సమస్యలపై గళమెత్తిన బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణ సమస్యల పరిష్కారం చూపాలని మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకటరామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె.వి.నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, జిల్లా మేధో కమిటీ మెంబర్ రెడ్డి మల్లారెడ్డి, అసెంబ్లీ ప్రచార కమిటీ కన్వీనర్ ఆర్.కాసులు మొదలైన వారు పాల్గొన్నారు.

## కార్తిక మాస వన భోజనాలు



మార్టూరు, మేజర్‌న్యూస్: గ్రామ పంచాయతీ కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా వన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ వన భోజనాలకు గ్రామ సర్పంచ్ బి.సునీత భాయ్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బి.శాంతి భాయ్, గ్రామ ఉపసర్పంచ్ రామారావు, గడ్డం మస్తాన్వలి వక్స్ బోర్డ్ సెక్రెటరీ మండల పార్టీ అధ్యక్షులు పఠాన్ కలేశావళి, జెసిఎస్ కన్వీనర్ రవిచంద్ర, కారుచోల సులేమాన్, గ్రామ పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వెంకయ్య ఆశ్రమంలో వృద్ధులకు చీరలు పంపిణీ



మార్టూరు, మేజర్‌న్యూస్: విజయనగర కాలనీ వెంకయ్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆశ్రమంలో జొన్నతాళి వాస్తవ్యులు శివరాత్రి ముసలయ్య గంగమ్మ దంపతులు కార్తీక సోమవారం సందర్భంగా ఆశ్రమంలో వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొర్రపాటి లక్ష్మీనారాయణ, రమాదేవి దంపతులు, ఆశ్రమ నిర్వాహకుడు తన్నీరు శివ రాజేష్ పాల్గొన్నారు. ఆశ్రమ అధ్యక్షులు శివ రాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఆడుదాం ఆంధ్రను విజయవంతం చేయండి



కొమరోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంతో పల్లెటూర్లలో సహ ఆసక్తిగల ఆటగాళ్లను వాళ్ళ నైపుణ్యాలను వెలికి తీయడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని సచివాలయం స్థాయి నుంచి మండల స్థాయి వరకు విజయవంతం చేసి మండలానికి మంచి పేరు తీసుకురావాలని స్థానిక ఎంపీడీవో డి.నరసయ్య సోమవారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర కిట్ల పంపిణీ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య తిథులుగా స్థానిక ఎంపీపీ అమూల్య, జడ్పిటిసి వెంకట నాయుడు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సచివాలయ పరిధి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఆటలు పోటీలు జరుగుతాయని ఇందులో ఐదు రకాల ఆటలకు సంబంధించి కిట్లను పంపిణీ చేయడం జరిగిందని, ఈ ఆటలకు సంబంధించి సచివాలయ పరిధిలో ఎన్రోల్మెంట్ అయిన ఆటగాళ్లతో సచివాలయ పరిధిలో ఆటలు పోటీలు నిర్వహించి అక్కడనుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వాళ్లను మండల స్థాయికి అలాగే నియోజకవర్గ జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే ఆడుదాం ఆంధ్ర కిట్లను సచివాలయంలో భద్రపరిచి సచివాలయ స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రజల్లోకి ప్రచారం ద్వారా తీసుకువెళ్లి కార్యక్రమం విజయవం తానికి అందరూ సమన్వయంగా కృషిచేసి సహకరించాలని తెలియజేశారు. .కార్యక్రమంలో ఎంపీటీసీలు శ్రీనివాస్ రెడ్డి, రమణ, ఇఓఆర్‌డి ఆదాం షఫీ, సీనియర్ సహాయకుడు రాధాకృష్ణ, వైసిపి నాయకులు విశ్వరూపం, సుభాని, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు

## ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రజలందరికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం మార్కాపురం మండలం లోని తూర్పు పల్లి సచివాలయం పరిధిలోని ఎస్సీ పాలెంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి పాల్గొ న్నారు. అనంతరం వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమాను లు ఎమ్మెల్యే కెపికి ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి ప్రతి గడప గడప పర్యటించి వారి సమస్య లు తెలుసు కున్నారు. సమస్యలను తెలిపిన వారు వెంటనే సంబంధిత అధికారులకు సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మం డలంలోని పలు శాఖలకు చెందిన అధికారులు, జడ్పి టిసి నారు బాపన్ రెడ్డి, తూర్పుపల్లె ఎంపీటీసీ మాలపాటి శ్రీనివాసరెడ్డి, గజ్జలకొండ ఎంపీటీసీ జమ్మలమడుగు రమేష్, గ్రామ ప్రజ లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామకంఠాన్ని ఆక్రమించే వారిని తొలగించాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కంకణంపాడు గ్రామపంచాయతీలో గ్రామ నడిబొడ్‌లో ఉన్న దిగుడుబావిని ఆక్రమించిన వారిని తొలగించాలని ఆ గ్రామ కాపురస్తులు సోమవారం నాడు స్థానిక ఎంపీడీవో ఎంఆర్‌ఓకి వినతిపత్రం సమర్పించారు. ఆ గ్రామం ఏర్పడే నుంచి గ్రామస్తులకు ఉపయోగపడే దిగుడుబావి ఉండగా ప్రస్తుతం బోర్లు గ్రామంలో వేయగా ఆ గ్రామ దిగుడు బావి పురాతనంగా ఉన్నందున బావిలో నీళ్లు లేనందున గ్రామస్తులు దానిని పూడ్చివేశారు. అనంతరం ఆ గ్రామంలోని బీసీ సామాజిక వర్గమైన దూదేకుల వారికి వివాహాలకు శుభకార్యాలకు వాడుకునే విధంగా ఆ స్థలాన్ని కమ్యూనిటీగా వినియోగించుకుంటున్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో ఆ గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ ఆ స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నంలో భాగంగా అతని సొంత కారును కొన్ని రోజులు పార్కింగ్ చేసి గ్రామస్తులు ఇదేమి అనగా అవసరమైనప్పుడు కారును తొలగిస్తానని తెలిపి గత వారం రోజుల క్రితం ఆస్థానములో సుమారు అయిన బంకును తీసుకొచ్చి ఆక్రమించడం తరుణంలో గ్రామస్తులు అడ్డుకోనంగా నేను తీసేది లేదు మీ దిక్కున వారికి చెప్పుకోండి అని అతను ఆ స్థలాన్ని ఆక్రమించేటటుకు ప్రయత్నించుండగా ప్రస్తుతం ఆ గ్రామస్తులు స్థానిక తాసిల్దార్ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. గ్రామలోని ప్రభుత్వ స్థలాలను ఎవరు ఆక్రమించుకోకూడదు అని చట్టం ఉన్నప్పటికీ అతను దౌర్జన్యంగా బంకు వేసి గ్రామస్తులు ఇబ్బంది పెడుతు న్నారని వారు తెలిపారు కనుక కలెక్టర్ వారు స్పందించి ఆక్రమించే స్థలాన్ని ఖాళీ చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అనుమతులు లేని బయో ఉత్పత్తులు అమ్మరాదు



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని ఎరువుల దుకాణాదారులు ప్రభుత్వ అనుమతులు లేని బయో ఉత్పత్తులు అమ్మరాదని మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ నారాయణ తెలిపారు. సోమవారం దొనకొండలోని గ్రోమోర్ సెంటర్, యశస్విని ట్రేడర్స్, జువారి ఫామ్ హబ్ లిమిటెడ్ షాపులను తనిఖీ చేశారు. ఎరువుల బస్తాలను తూకాలు వేసి నికర బరువు ఉందో లేదో తనిఖీ చేశారు. అలాగే బయో ఉత్పత్తులు అమ్మాలంటే ఖచ్చితంగా ఫార్మ్‌జి 2 లేదా ఫార్మ్‌జి3లు ఉండాలని అవిలేని బయో ఉత్పత్తులు అమ్మిన యెడల కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ రోజు తనిఖీ చేసిన షాపులలో కంపెనీల అనుమతి పత్రాలు లేని 363 కేజీల సుమారు రూ.94,649లు విలువ కలిగిన సూక్ష్మ పోషకాలు అమ్మకాలను నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే 162 లీటర్ల బయో ఉత్పత్తులు సుమారు రూ.2,93,252లు విలువ కలిగిన బయో ఉత్పత్తులను ఫార్మ్ జి లేని కారణంగా అమ్మకాలను నిలిపివేశారు. రైతులు అడిగిన ఎరువులు, పురుగుమందులని మాత్రమే ఇవ్వాలన్నారు. ఏదైనా తేడా జరిగినట్లు సమాచారం ఉంటే లైసెన్స్ రద్దుకు సిఫార్ చేయబడునని తెలియజేశారు. రైతులకు కొనుగోలు చేసిన మందులకు రశీదు ఇవ్వాలని ఆదేశించారు. ఆయన వెంట వ్యవసాయ సహాయకులు రవితేజ, విన్ని బాబు పాల్గొన్నారు.

## సోడాయిపాలెం దేవస్థానంలో ప్రత్యేక పూజలు



రేపల్లె, మేజర్‌న్యూస్: సోడాయపాలెం గ్రామంలో కొలువుదీరిన బ్రహ్మసూత్ర నిర్మిత శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ చౌడేశ్వరి స్వామి దేవస్థానం లో సోమవారం కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించామని దేవస్థాన పరిపాలన అధికారి రాజేశ్వర రావు తెలిపారు. మహాన్యాసి పారాయణ, బంగారు పొడితో కనకాభిషేకం, 15 కేజీల విభూతితో బస్మాభిషేకం, నవరత్నములతో రత్నాభిషేకం, ఏకాదశి రుద్రాభిషేకములు వైభోపేతంగా జరిపించామని తెలిపారు. రాష్ట్ర గౌడ సంఘం నయ కులు కాటూరి శివ నాగబాబు దంపతు లు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివార్లకు పూజలు నిర్వహించారు.

## 1116 శివ లింగాల దేవాలయంలో భక్తులు పూజలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జమ్ములపాలెం గ్రామంలో వేంచేసియున్న 1116 శివలింగాల దేవాలయంలో సోమవారం కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో 1116 శివలింగాల దేవాలయాన్ని దర్శించి శ్రీ పంచముఖేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీ పంచముఖేశ్వర స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, దీపారాధనలు చేసి శ్రీ పంచముఖేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ కుటుంబాలు చల్లగా ఉండాలని, అష్టైశ్వర్యంతో తమ కుటుంబాలను దీవించాలని శ్రీ పంచముఖేశ్వర స్వామి వారిని భక్తులు వేడుకున్నారు. మండలంలోని అన్ని శివాలయాలలో కార్తీక్ మాసం చివరి సోమవారం సందర్భంగా మహిళా భక్తులు మహాశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# టిడిపితోనే ప్రజల జీవితాల్లో వెలుగులు: ఇంటూరి





కందుకూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ప్రతి వర్గానికి మేలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని కందు కూరు టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం 7వ వార్డులో రెండవ రోజు బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాగేశ్వరరావుకు కందుకూరులో ముస్లింల ఆత్మీయస్వాగతం పలికారు. 7వ వార్డు మహమ్మదీయ మసీదు, విక్కిరాలపేట రోడ్డుకు తూర్పు వైపున ప్రాంతాల్లో నాగేశ్వరావు ఇంటింటికి వెళ్లి మినీ మ్యానిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా గతంలో వైసిపికి జైకొట్టిన పలువురు ముస్లిం సోదరులు,ఐఎన్ఆర్ ను తమ ఇంటికి సాదరంగా ఆహ్వానించి మద్దతు తెలపడం విశేషం. జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పరిపాలన, ప్రజలను దోచుకుంటున్న వ్యవహారం, ప్రభుత్వ వైఫల్యాలు, రాష్ట్రం నాశనమైన విధానాన్ని నాగేశ్వరరావు వివరిస్తున్న క్రమంలో తాము పడుతున్న బాధలను ముస్లిం సోదరీమణులు ఆయన వద్ద ప్రస్తావించి ఆవేదన చెందారు. గత ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చి, ఓట్లు వేయించుకున్న స్థానిక ఎమ్మెల్యే ఆ తరువాత కనిపించలేదని మహిళలు తెలిపారు. పింఛన్లు తొలగిస్తున్నారని, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందడం లేదని చెప్పారు. ఈసారి జగన్మోహన్ రెడ్డికి ఓట్లు వేసే ప్రసక్తే లేదని, చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తామని అనేకమంది స్పష్టంగా చెప్పారు. అనంతరం పార్టీ నాయకుడు షౌకత్ ఇంట్లో జరిగిన దువా కార్యక్రమంలో నాగేశ్వరరావు పాల్గొనగా, మత పెద్దలు ఆయనను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు గౌస్ బాషా, రూబీ, ఖాదర్ బాషా, ఖలీల్, యూనిస్, వహీద్, జమీర్, ఖలీల్, భాషావలి, అస్మత్ భాయ్, ఖుర్దుస్ ఫరీద్, షాకీర్, ఆర్ఎంపీ నజీర్, కోటేశ్వరరావు అల్లం వెంకటేశ్వర్లు, చల్లా వెంకటేశ్వర్లు, చంటి, జియావుద్దీన్, కరిముల్లా ఫాజిల్, గౌస్ బాషా, మహమ్మద్ అలీ, డాక్టర్ ఖాదర్ బాషా, సలాం, ఫిరోజ్, ఖలీల్, సయ్యద్ బాబు, భాష, సుభాని పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన 'గనుల భద్రతా వారోత్సవాలు'

## – చీమకుర్తి సెక్టార్ గనులను ప్రశంసించిన మైన్స్ సేఫ్టీ డైరెక్టరు సుప్రియో











చీమకుర్తి, మేజర్‌న్యూస్ః గత సంవత్సరంలో ఎటువంటి ప్రమాదాలు చీమకుర్తి గ్రానైట్ గనులల్లో సంభవించక పోవటంతో చీమకుర్తి సెక్టార్ గ్రానైట్ గనులను గనుల భద్రత డైరెక్టరు సుప్రియో చక్రవర్తి ప్రశంసించారు. సోమవారం చీమకుర్తిలో 21వ గనుల భద్రతా వారోత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. రీజియన్-3 (ప్రకాశం, బాపట్ల, పల్నాడు)లో గనుల తనిఖీ కార్యకలాపాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రామతీర్థంలోని జి.వి.టి.సి.లో సభ జరిగింది. సభకు ముఖ్యఅతిదిగా మైన్స్ అండ్ సేఫ్టీ డైరెక్టరు సుప్రియో చక్రవర్తి హాజరై మాట్లాడుతూ గ్రానైట్ క్వారీలల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యల గురించి వివరించారు. ప్రమాదాలను జీరో స్థాయికి తేవాలన్నారు. భద్రతా పద్ధతుల గురించి విలువైన ఇన్‌పుట్‌లను పంచుకున్నారు. డిశెంబరు 24వ తేది ఒంగోలులో జరిగే ముగింపు భద్రతా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆశిస్తున్నాను అన్నారు. తొలుత ముఖ్యఅతిది మైన్స్ అండ్ స్టేఫ్టీ డైరెక్టరు సుప్రియో చక్రవర్తికి హోస్ట్ యాపిల్ గ్రానైట్స్ అధినేత శిద్దా సూర్యప్రకాశరావు, జి.ఎం.శిద్దా పవన్‌కుమార్ పూలబొకేతో, శాలువాలతో మేళతాళాలతో వేదమంత్రాలు, పూర్ణకుంబంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ధ్వజారోహణం, జ్యోతి ప్రజల్వన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లవ గ్రానైట్ అధినేత కె.సుబ్బారెడ్డి, ఒంగోలు గెలాక్సీ గ్రానైట్ అధినేత చలువాది బదరీనారాయణ, ఆర్ఆర్ఆర్ గ్రానైట్ యజమాని రవిచంద్రన్, షాహీన్ గ్రానైట్ యజమాని అజీమ్, జి.వి.టి.సి.ప్రదాన కార్యదర్శి సుభాస్కర్ రెడ్డి, గ్రానైట్ క్వారీల యజమానులు, క్వారీల జనరల్ మేనేజర్లు, మేనేజర్లు, కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం:ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యమని గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటి' కార్యక్రమంలో భాగంగా బేస్తవారిపేట మండలం, 'పందిళ్ళపల్లి' గ్రామంలో జనసేన ఇంచార్జ్ బెల్లంకొండ సాయిబాబుతో కలిసి ముత్తుముల అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి తెలుగుదేశం జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను మహిళలకు, ప్రజలకు వివరించారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే ఆడబిడ్డ నిధి ద్వారా మహిళలకు యేటా రూ.18 వేలు అందించటం జరుగుతుందన్నారు. వైసీపీ పాలనలో గ్రామాల్లో ఎటువంటి జరగకపోగా పంచాయతీ నిధులను కూడా స్వాహా చేసిన ఘనత జగన్ రెడ్డిదే అన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో పందిళ్ళపల్లె గ్రామంలో ఎంతో అభివృద్ధి చేశానని సిమెంట్ రోడ్లు, త్రాగునీటి సమస్యలను పరిష్కరించానని, కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం చేశానని, పెన్షన్లు, పక్కా గృహాలు, రైతురథం ద్వారా ట్రాక్టర్లు ఇప్పించానని, రాబోయే ఎన్నికల్లో మీ అందరి ఆశీర్వాదంతో విజయం సాధించి అన్నీ గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి టీడీపీ జనసేనల ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజలంతా తమ ఓటు ద్వారా వైసీపీ అరాచక పాలనకు ముగింపు పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సోరెడ్డి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంటిక నరసింహా యాదవ్, జె. బి.కె.పురం ఎంపీటీసీ పూనూరు భూపాల్ రెడ్డి, రాష్ట్ర టి.ఎన్.ఎస్.ఎఫ్. కార్యదర్శి ఆవుల శ్రీనివాస రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ లు ముప్పూరి రాము, తాళ్ళ శ్రీనివాస రెడ్డి, కర్నాటి నారాయణ రెడ్డి, ఆవుల కృష్ణారెడ్డి, బొల్లా లక్ష్మిరెడ్డి, ముక్కు కృష్ణంరాజు, తోటకూరి అచ్చయ్య, ఆదినారాయణ మరియు జనసేన జిల్లా కార్యదర్శి లంకా నరసింహారావు, బెస్తవారపేట మండల అధ్యక్షుడు ముంతల మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కువ్వారపు దేవరాజ్, సంయుక్త కార్యదర్శి దూదేకుల హుస్సేన్, కంభం మండల అధ్యక్షుడు తాడిశెట్టి ప్రసాద్, కార్యదర్శి మేకల రాజ్ కుమార్ మోక్షగుండం గ్రామ నాయకులు సందేపోగు యోహన్, తోటకురి కొండయ్య, బుదాల చిన్న శేషయ్య, తోటకూరి డేవిడ్ రాజు, బూదల యోహన్, జమ్ములదిన్నె పిచ్చయ్య, జిలానీ, కాశిం, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు మార్గం అనుసరణీయం

## - సెమీ క్రిస్మస్ వేడుకలో జడ్‌పి ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ

దర్శి, మేజర్‌న్యూస్: క్రీస్తు మార్గం అనుసరానియమని, క్రీస్తు బోధనలు పాటిస్తూ సంతోషంగా ఉండాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి



వెంకాయమ్మ అన్నారు. దర్శిలో పొదిలి రోడ్డులోని శ్రీనివాస కల్యాణ మండపం నందు సెమీ క్రిష్టమస్ వేడుకలను సోమవారం నిర్వహించారు. ఇవేడుకలలో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమెల్యే శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ



మాట్లాడుతూ క్రీస్తు బోదించిన శాంతి, ప్రేమను పాటిస్తూ తోటి వారి పట్ల ప్రేమతో ఉండాలని కోరారు. మాజీ ఎమెల్యే శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం క్రిస్టియన్‌లు ఆర్ధికంగా అభివృద్ధి చెందెందుకు పలు పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, వైకాపా నేతలు పాల్గొన్నారు.

# సేవలో అంకితభావం ధన్యం

కందుకూరు, మేజర్‌న్యూస్: సేవారంగంలో పని చేసే వృత్తిదారులు ధన్యులవుతారని ప్రకాశం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ పి.ప్రకాష్ బాబు ఉద్భోదించారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో సరోజినీ నర్సింగ్ కాలేజీ రెండో బ్యాచ్ విద్యార్థినుల నుద్దేశించి సోమవారం ఆయన ప్రసంగించారు.



నర్సింగ్ కోర్సు పూర్తి చేసిన వారికి యూరప్,అమెరికా లాంటి దేశాలలో చాలా డిమాండ్ ఉందని వారి అంకితభావం సేవలను బట్టి జీతభత్యాలు లక్షల్లో ఉంటాయని ప్రకాష్ వెల్లడించారు. వైద్యరంగంలో విద్యార్థులు ఆది నుంచి అనుమానాలను నివృత్తి చేసుకునే అలవాటు ప్రగతి మార్గమన్నారు. సర్వీస్ ఫస్ట్, ఇన్ కమ్ నెక్ట్ అనే దృక్పథంతో వృత్తిని నిర్వర్తిస్తే అనూహ్యామైన గుర్తింపుతో మదర్ థెరీసా లాంటి వారి ఆదర్శకులవుతారని ప్రకాష్ పేర్కొన్నారు. రక్తదానం పై వున్న అపోహాలను తొలగించుకొని తోటి వారిని ప్రోత్సహించాలన్నారు. రక్తదానం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని సైన్స్ చెబుతున్న తీరును పలు ఉదాహరణలతో వివరించారు. 18 సంవత్సరాల దాటిన వారే వరైనా ప్రతి నాలుగు నెలలకోసారి రక్తదానం చేయడం శ్రేయోదాయకంగా ప్రకాష్ అభివర్ణించారు. ఒకరి రక్తదానం మరో మనిషికి ప్రాణదానం అని గుర్తించాలన్నారు. కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ ప్రతి భాగంలో తాము,తమ విద్యార్థులు అగ్రగామిగా ఉండటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఎన్.సి.సి,ఎన్.ఎస్.ఎస్ లాంటి విభాగాలలో కూడా ప్రకాశం విద్యార్థులు టాప్ లో ఉండడం తమకు గర్వకారణం మన్నారు. నర్సింగ్ డిగ్రీ సాధించిన విద్యార్థుల సేవకు ఇతర దేశాలలో డాక్టర్ల ను మించిన గౌరవం, సంపాదన ఉంటుందన్న విషయాన్ని తెలుసుకొని విజ్ఞానాన్ని సాధించాలన్నారు. టెక్నికల్ డైరెక్టరు డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సింగ్ వృత్తిలో సేవకు ప్రాధాన్యమిస్తే అంచనాలను మించి ఆర్జన ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సి .హెచ్ .రవి కుమార్,వైస్ ప్రిన్సిపాల్ వి.హరిబాబు, సరోజినీ దేవి కాలేజ్ ఆఫ్ నర్సిం గ్ పర్యవేక్షకులు జి.ప్రసాద్, టి.జ్యోతి, కే.సోనీ, ఎన్.మృదుల పాల్గొన్నారు.

# సకాలంలో అర్జీలను పరిష్కరించండి

## 'స్పందన'లో జేసీ శ్రీనివాసులు అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్పందనలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో 'స్పందన', 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో సుమారు 260 అర్జీలు వచ్చాయన్నారు. పిటిషన్లు రీఓపెన్ కాకుండా చూడాలని ఆయన చెప్పారు. స్పందనలో వచ్చిన అర్జీలను నిర్దిష్ట వ్యవధిలోగా కచ్చితంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. అర్జీలను పరిష్కరించడంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. ఒకే సమస్యపై కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకోవద్దని అధికారులను ఆయన ఆదేశించారు. పరిష్కరించలేని అర్జీలను వారికి అర్థమయ్యేలా వివరించాలన్నారు. అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రజలు ఫోన్లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు.

**కొన్ని అర్జీలు పరిశీలిస్తే...**

1.పెద్దారవీడు మండలం, తోకపల్లి గ్రామం నుంచి కె. వెంకటేశ్వర్లు ఫోన్ చేశారు. తమ భూమిని ఆన్ లైన్లో ఎక్కించాలని జాయింట్ కలెక్టర్ ను కోరారు. ఈ సమస్యపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ, సమస్యను వెంటనే పరిష్కరించాలని పెద్దారవీడు మండల తహశీల్దారు ఆదేశించారు.

2.కనిగిరి మండలం తుమ్మగుంట గ్రామం నుంచి వి.శివకృష్ణ ఫోన్ చేశారు. సర్వే నెం. 240-3లో ఉన్న తమ భూమిని ఆక్రమించారని, తమకు న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ, ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని కనిగిరి మండల తహశీల్దారు ఆయన ఆదేశించారు.

3.పొదిలి మండలం నవమిట్ట నుంచి కె.బాదుల్లా ఫోన్ చేశారు. తమ భూమికి సంబంధించి పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేయడంలేదని జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సమస్యపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ, వెంటనే సమస్యను పరిష్కరించాలని పొదిలి మండల తహశీల్దారు ఆదేశించారు.

4.అర్థవీడు మండలం పాపినేనిపల్లి గ్రామం నుంచి బి.లింగన్న ఫోన్ చేశారు. తమ పొలంలోకి వెళ్లడానికి దారి లేదని, దారిని ఇప్పించాలని జాయింట్ కలెక్టర్ను కోరారు. ఈ సమస్యపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ, ఈ విషయాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించాలని అర్థవీడు మండల తహశీల్దారును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఉమాదేవి, లోకేశ్వరరావు, వరకుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మొక్కుబడి ఎస్సీ, ఎస్టీ సమావేశాలు ఎందుకు....?

## దళిత మంత్రి ఆదిమూలపు స్పందించాలి

## దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎస్సీ ఎస్టీ హత్య కేసుల్లో బాధితులకు బొమ్మిడి ఇవ్వకుండా ఉద్యోగాలు చివరాకరికి రిలీఫ్ కూడా మంజూరు చెయ్యకుండా మూడు కోట్ల రూపాయలు పెండింగ్ రిలీఫ్ నిధులు విడుదల చెయ్యకుండా మొక్కుబడి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటీరింగ్ సమావేశం నిర్వహించడంపై జిల్లాకు చెందిన దళిత మంత్రి ఆదిమూలపు సురేష్ స్పందించాలని దళిత నేత నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. ఈ నెల 12వ తేదీన మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటీరింగ్ కమిటీ సమావేశం సంవత్సరం చివరకారిలో లెక్కకోసం జరుపుతున్నరన్నారు. ఎస్సీ ఎస్టీ యాక్ట్ పార్లమెంట్‌లో ఆమోదం పొందిన తరువాత జివో ఎంయస్ నెంబర్ 95 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలులోకి తెచ్చిందన్నారు. ఎ జీవో ప్రకారం ఎస్సీ ఎస్టీ హత్య కేసుల్లో బాధితులకు అడిషనల్ రిలీఫ్ గ 5 ఎకరాలు మెట్ట లేదా రెండు ఎకరాల మాగాణి ఇవ్వవలిసి ఉందన్నారు. ఈ జిల్లాలో ఇంతవరకు ఒక ఎస్సీ ఎస్టీ హత్య కేసు లో కూడా బాధితులకు సాగు భూమి కాదు లేదా కనీసం ఇంటి స్థలం కూడా ఇవ్వలేదన్నారు. అలాగే జిల్లాలో ఎస్సీ ఎస్టీ హత్య చార బాధితుల రిలీఫ్ మరియు ఉద్యోగాల ఫైల్లు మోక్షం కలిగించేలా విజిలెన్స్ మోనటరింగ్ కమిటీకి అధ్యక్షత వహించనున్న మంత్రి ఆదిమూలపు సురేష్ సమీక్షించాలని దళిత నేత నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దళిత నాయుకులు దార అంజయ్య, తానికొండ ఆనంద్, కాకుమాను రవి, గర్నెపూడి యోహాను, తదితరులు ఉన్నారు.







# పూజల్లో గంటా రమణయ్య

## సిద్దేశ్వరం, భైరవకోన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

## గంటా రమణయ్య కుటుంబ సభ్యులకు తీర్థప్రసాదాలు అందజేసిన దేవస్థాన నిర్వాహకులు

పామూరు, మేజర్‌న్యూస్: కార్తీక మాసం నాలుగవ సోమవారం సందర్భంగా పలు దేవస్థానాలలో ప్రముఖ రియల్టర్ గంటా రమణయ్య - రమణమ్మ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నెల్లూరు జిల్లాలోని సీతారామపురం మండలంలోని సిద్దేశ్వర కోనలో వెలసి ఉన్న గటిక సిద్దేశ్వర స్వామి దేవస్థానం, భైరవకోనలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# మిచౌంగ్ తుఫాన్‌తో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

## జేసీ శ్రీనివాసులకి సిపిఎం బృందం వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో పంట నష్టం జరిగిన రైతులను ఆదుకోవాలని, పూడిపోయిన గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటును తక్షణమే రిపేరు చేయాలని కోరుతూ సిపిఎం ప్రతినిధి బృందం సోమవారం జిల్లా సంయుక్త కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. జేసీని మర్యాద పూర్వకంగా కలిసి వినతిని అందజేస వివరించారు. తుఫాను వలన పొగాకు, మిర్చి, సెనగ, కంది, అరటి, బొప్పాయి తోటలు, బొబ్బర్లు, వరి వగైరా పంటలు నీటి మునిగి రైతులు నష్టపోయారని తెలిపారు. జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ సిపిఎం ప్రతినిధులు పెట్టిన డిమాండ్లను ప్రభుత్వము, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికికృషి చేస్తామని హామీ ఇచ్చారు . ఈ ప్రతినిధి బృందంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు జీ. రమేష్, వి. బాలకోటయ్య, కే.రమాదేవి ఉన్నారు.

# జిల్లా పరిషత్‌లో కారుణ్య నియామకాలు

## నియామకపత్రాలను అందజేసిన చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్‌లో పలువురికి కారుణ్య నియామకాలను అందజేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకా యమ్మ చేతుల మీదగా ఉద్యోగ నియామ కాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి, ముఖ్యకార్య నిర్వహణాధికారి బి.జాలిరెడ్డి, ఉప ముఖ్య కార్య నిర్వహణాధికారి సి. హనుమంతరావు, పరిపాలనాధికారి వాకా శ్రీనివాసరెడ్డి, సంబందిత గుమస్తా కిషోర్ బాబు పాల్గొన్నారు. వంకాయల పాటి హిమ బిందు, టైపిస్ట్ మండల ప్రజా పరిషత్, చిన్నగంజాం, పాతకోట వెంకట శేషసాయికృష్ణ, ఆఫీస్ సబార్డి నెట్ మండల ప్రజా పరిషత్, గుడ్లూరు, ఆఫీస్ సబార్డి నెట్‌జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మాచవరం, కందుకూరు, మలపాక ప్రమీల, ఆఫీస్ సబార్డి నెట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బి.పేట, పారావందన, ఆఫీస్ సబార్డి నెట్, మండల ప్రజా పరిషత్, టంగుటూరు, బల్లాని వెంకట అక్షయ్, ఆఫీస్ సబార్డి నెట్, మండల ప్రజా పరిషత్, తాళ్ళూరులో ఉద్యోగాలను కేటాయించారు.

# స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా ఎస్పీ మలికగర్గ్ ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్పందన ఫిర్యాదులపై అలసత్వం లేకుండా సత్వరమే పరిష్కరించాలని ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్ పోలీసు అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందనకు 124 ఫిర్యాదులు అందాయి.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన పిటీషనర్ల లిఖితపూర్వక వినతులను జిల్లా ఎస్పీ స్వీకరించి వారితో మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలు సవివరంగా అడిగి తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై చట్టపరిధిలో దర్యాప్తు జరిపి త్వరితగతిన పరిష్కరిస్తామని



జిల్లా ఎస్పీ వారికి భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ల పరిధిలోని అధికారులతో ఎస్పీ గారు మాట్లాడి ప్రతి ఫిర్యాదుపై వెంటనే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చాలని ఎస్పీ ఆదేశించారు. స్పందన ఫిర్యాదులపై అలసత్వం వహించరాదని, అలాగే స్పందన పిర్యాదులపై తీసుకున్న చర్యలపై కూడా నివేదిక ఇవ్వవలసిందిగా అధికారులకు ఆదేశించారు.

ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు డిఎస్‌బి డిఎస్పీ బి.మరియాదాసు, ఒంగోలు డిఎస్పీ నారాయణ స్వామి రెడ్డి, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ వి.శ్రీనివాస రావు, దిశ డిఎస్పీ శ్రీనివాసరావు, ఐసీసీఆర్ సిఐ దుర్గా ప్రసాద్, ప్యానెల్ అడ్వొకేట్ బివి. శివరామకృష్ణ, స్పందన ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకయ్య ఆశ్రమంలో ఘనంగా సీఐ ఫిరోజ్ పుట్టినరోజు వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: వెంకయ్య సోషల్ వెల్ఫేర్ ఆశ్రమంలో సీఐ ఫిరోజ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. చీరాల వాస్తవ్యులు ఎం.డి ఫిరోజ్ (కలిగిరి సీఐ) పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని వారి జరీనా, కుటుంబ సభ్యులు ఆశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బాపట్ల జిల్లా వర్క్ బోర్డ్ సెక్రటరీ గడ్డం మస్తాన్ వలి, మార్టూరు పంచాయతీ సెక్రటరీ తన్నీరు శ్రీనివాసరావు, సచివాలయం సెక్రెటరీ మీరావలి, పోలీస్ నాగూర్, ఎంపీటీసీ కరీముల్లా, జానీబాషా, రఫీ, కరీంబాషా, ఆశ్రమ నిర్వాహకుడు తన్నీరు శివ రాజేష్ పాల్గొన్నారు.

## నిలుచున్న ట్రాక్టర్‌ని వెనకనుంచి ఢీకొన్న క్రేన్

**- వ్యక్తి దుర్మరణం**



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: క్రేన్ ట్రాక్టర్ ఢీకొనడంతో ఒక వ్యక్తి మరణించాడు మండల పరిధిలోని నరసింహ అంబపురం గ్రామానికి చెందిన ఉండేలా వెంకట్ నారాయణ (55) చెందిన తన సొంత ట్రాక్టర్‌ని జామాయిల్ లోడ్‌తో వెళ్తుండగా మొగలూరు, మరపుగుంట్ల గ్రామ మధ్యలో ట్రాక్టర్ రిపేరు చేస్తుండగా టాక్టర్ టిప్పర్‌కు మధ్యలో ఉండి రిపేర్ చేస్తున్నగా వెనక నుండి అతివేగంగా వచ్చిన క్రేన్ ట్రాక్టర్ ని తగలడంతో మధ్యలో ఉన్న వెంకటన్న నారాయణను మీదుగా టాక్టర్ పెద్ద టైరు మీదుగా వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక ఎస్సై మహేష్ కుమార్ సంఘటన స్థలానికి వెళ్లి మరణించిన వెంకటనారాయణ బాడీని కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం తరలించారు. ఈ మేర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యాలయం ప్రారంభం



రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ నూతన కార్యాలయం ను ఐ.ఆర్.ఈ. ఎఫ్. సంస్థ అధినేత బిషప్ డాక్టర్ ఇమ్మానుయేల్ రెబ్బా ప్రారంభించారు. పట్టంలోని తాలూకా ఎదురు బాలాజీ టవర్స్ లో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిషప్ ఇమ్మానుయేల్ రెబ్బా మాట్లాడుతూ పాస్టర్ల మధ్య స్నేహ సంబంధాలు మెరుగు పరిచేందుకు ఇదొక వేదిక అన్నారు. నియోజకవర్గంలోని పాస్టర్లు అందరూ ఆత్మీయంగా బలపడేందుకు కావలసిన శిక్షణ తరగతులు నిర్వహించటం తో పాటు సమస్యలు పరిష్కరించేందుకు సమిష్టిగా సంఘం తరుపున కృషి చేస్తామన్నారు. కార్యక్రమములో ఐ. ఆర్.ఈ. ఎఫ్. సంస్థ ప్రతినిధి జాన్ రెబ్బా,కమిటీ సభ్యులు పాస్టర్ కొండేటి వేంకటేశ్వరావు, పాస్టర్ శామ్యూల్, పాస్టర్ దినేష్, పాస్టర్ సంపత్ కుమార్, పాస్టర్ జాన్ బాబు పాస్టర్ ఇమ్మానుయేల్ పాస్టర్ షారోన్ పాస్టర్ సాల్మన పాల్గొన్నారు.

# సముద్ర తీరాన విచ్చేసిన యాత్రికులకు అన్న సంతర్పణ

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మాడా సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సుమారుగా 8000 వేల మంది భక్తులకు అన్నదానం మాడా సుబ్రహ్మణ్యం కు కృతజ్ఞతలు తెలిపిన భక్తులు.తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని చెయ్యడమే ధ్యేయంగా బాపట్లలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయడామే లక్ష్యంగా పెట్టుకొని కార్తీక మాసం పురస్కరించుకొని సూర్యలంక సముద్ర తీరాన విచ్చేసిన భక్తులకు బాపట్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామ సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గత నెల రోజులు క్రిందట కార్తిక మాసం వచ్చే నాలుగు సోమవారాలకు ప్రతి సోమవారం అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ అన్న వితరణ



కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. అదేవిధంగా కార్తీక మాసం చివరి సోమవారం కూడా అన్న సంతర్పణ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి సుమారుగా 8000 మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదం తీసుకున్నారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులకు అన్నదానం చేయడంలో ఉన్న సంతోషం దీనిలో లేదని ఇందుకే అన్నదానం చేశానని అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చేసేందుకే తెలుగుదేశం పార్టీ తరపున ప్రతి కార్యక్రమం చేపట్టి ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ అన్న కార్యక్రమంలో అన్న సంతర్పణ పాల్గొన్న భక్తులు మాట్లాడుతూ మంచి భోజనం పెట్టారు మీరు చల్లగా ఉండాలని దీవించారు అదేవి ధంగా రాబోయేది తెలుగుదేశం పార్టీ కోసం మేము కూడా ఓటు వేసి గెలిపిస్తామని వారు హామీ ఇచ్చారు. అనంతరం వారు అన్నదానం చేసిన మాడ సుబ్రహ్మ ణ్యం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రేగులచెలక రెవిన్యూ వెబ్ ల్యాండ్ పునరుద్ధరించాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేగులచెలక పంచాయితీ రెవెన్యూ పరిధిలో గతంలో ప్రభుత్వ భూమి ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికావడంతో పరిశీలించిన రెవెన్యూ ఉన్నతాధికారులు ఎటువంటి కంప్యూటరీకరణ జరగకుండా రేగులచెలక వెబ్ ల్యాండ్ తాత్కాలికంగా నిలుపుదల చేశారని ఆక్రమణకు గురైన భూములకు సంబంధించి కాకుండా మిగతా భూములకు సంబంధించి వెబ్ ల్యాండ్ పునరుద్ధరణ చేయాలని జిల్లాకలెక్టర్ ఏ.యస్.దినేష్ కుమార్‌కు సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య పిర్యాదు చేశారు. సోమవారం జిల్లాకలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో రేగులచెలక రెవెన్యూ పరిధిలో భూములను ఆక్రమించుకుని ఆక్రమణదారులు అక్రమ మ్యుటేషన్ క్రయవిక్రయాలు రికార్డులు మార్చడం పలు అవకతవకలు జరిగినట్లు గతంలో రెవెన్యూ ఉన్నతాధికారులకు పిర్యాదు చేయడంతో రెవెన్యూ పరిధిలో భూములన్నింటిపై నిషేదం విధించారని ఆక్రమణలకు గురైన 245, 263, 224/1, 228, 267/3, 267/4, 267/7, 267/8, 267/10, 267/11, 267/12, 267/13, 224/2 సర్వేనెంబర్లపై ఎటువంటి కంప్యూటరీకరణ జరగకుండా నిషేధించి మిగతా భూములకు సంభంధించిన సర్వేనెంబర్లు కలిగిన రైతులకు 1బి, అడంగల్, క్రయవిక్రయాలు జరుకునే విధంగా వెబ్ ల్యాండ్ పునరుద్ధరణ చేయాలని రైతులకు బ్యాంకుల ద్వారా పంట ఋణం, బంగారు ఋణాలు తీసుకునేందుకు వెబ్ ల్యాండ్ ధృవీకరణ పత్రాలు అవసరమని రైతుల ఇబ్బందులను గమనించి రైతులకు న్యాయం జరిగే విధంగా పైన తెలిపిన సర్వేనెంబర్లను మినహాయించి మిగతా భూములపై నిషేదం తీసివేయాలని స్పందనలో కలెక్టరుకు సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య ఫిర్యాదు చేసి వినతిపత్రం అందజేశారు.

## స్పందన ఫిర్యాదులు తక్షణ పరిష్కారం

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్పందన కార్యక్రమంలో వచ్చిన వినతులకు తక్షణ పరిష్కారం మార్గం దొరుకుతుందని రెవెన్యూ డివిజనల్ అధికారిణ్ణి బి.ఎస్. హెలి షారోన్ అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమం భాగంగా రెవిన్యూ డివిజన్ పరిధిలోని 9 సమస్యలపై వినత పత్రాలు అందించారని ఆమె తెలిపారు.రేపల్లె మండలం కారుమూరు గ్రామం నందు ఎస్టి కాలనీ నందుగల డ్రైనేజీ వాటర్ తొలగించాలని,రేపల్లె మండలం పెనుమూడి గ్రామం నందు ఇళ్ల స్థలాల పంపిణీ లో గతంలో ఇచ్చిన ఇంటి స్థలం పట్టాను గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు వాలంటీర్లు తిరిగి ఇవ్వమని బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేశారని తెలిపారు.రేపల్లె మండలం సింగుపాలెం గ్రామం నందు తన భూమిని ఆన్లైన్ అడంగల్ నందు ఎక్కించవ లసిందిగా కోరుతూ,రేపల్లె మండలం నల్లూరుపాలెం సింగుపాలెం విశ్వేశ్వరం బొబ్బర్లంక పరిధిలోగల ప్రభుత్వ పోరంబోకు భూములను సాగు చేసుకుంటున్నా రైతులకు కూడా పంట నష్ట పరిహారం ఇప్పించవలసిందిగా కోరుతూ ఒక అర్జీవేమూరి మండలం చావలి గ్రామం నందు ఆర్ అండ్ బి



రోడ్డుకు ఇరువైపులా కరెంటు స్తంభాలను సరైన దూరంలో ఏర్పాటు చేయాలని కోరుతూ ఒక అర్జీ,వేమూరు మండలం వరాహపురం గ్రామం నందు దివ్య మహిళా గ్రూపు సభ్యులకు సున్నా వడ్డీ పథకం కింద నగదు మంజూరు గురించి ఒక అర్జీ,నగరం మండలం పుడివాడ గ్రామం నందు తన భూమి ఆన్లైన్ ఎక్కించవలసిందిగా కోరుతూ రెండు అర్జీలు,భట్టిప్రోలుమండలం వెల్లటూరు గ్రామం కు సంబంధించి అసైన్మెంట్ ల్యాండ్ సరైన లీగల్ హేర్లకు అప్పగించవలసిందిగా కోరుతూఒక అర్జీ మొత్తం 9 అర్జీలు వచ్చాయని వాటిని సంబంధిత అధికారులకు పంపించి త్వరగా పరిష్కారం అయ్యే విధంగా బాధితులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరించే విధంగా అధికారులకు అందజేస్తామని ఆర్.డి.ఓ. తెలిపారు.

## పిల్లల జీవన ప్రమాణ పెంపుకు యూనిసెఫ్ కృషి: మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: జాతి, మత, రాజకీయ వివక్ష లేకుండా అవసరాలే ఆధారంగా పిల్లలకు సహాయ పడాలన్నదే యూనిసెఫ్ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. యూనిసెఫ్ దినోత్సవం సంధర్భంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని చింతలపాలెం ఎస్సి కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో ఎస్.బి.సి.సి సెల్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్, కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్, సార్డ్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు మెర్సీ క్రిస్టియాన అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పిల్లల జీవన ప్రమాణ పెంపుకు యూనిసెఫ్ కృషి చేస్తుందని తెలిపారు. పిల్లలను ప్రభావితం చేసే సమస్యలను స్థిరమైన పరిష్కారాలపై ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేస్తుందని అన్నారు. ఎస్.బి.సి.సి జిల్లా కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లలు, వారి తల్లుల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి ఈ సంస్థ కృషి చేస్తుందని అన్నారు. వివక్షను తొలగించి ప్రపంచ వ్యాప్తంగా ఆహారం, విద్య, ఆరోగ్యం, పారిశుధ్యం లోపాల



ను పరిష్కరిస్తూ ప్రతి బిడ్డ వారి పూర్తి సామర్థ్యానికి ఎదగడానికి సమాన అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో యూనిసెఫ్ పనిచేస్తుందని తెలిపారు. సహకారం, బాలిక విద్య, బాలల సంరక్షణ, హెచ్ఐవి ఎయిడ్స్, బాలహక్కుల పరిరక్షణపై కార్యక్రమాలు నిర్వహిస్తుందని అవగాహన కలిగించారు. పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.జ్యోతి దేవి, పి.జ్యోతి, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, కమ్యూనిటీ సోషల్ వర్కర్ జి.సలోమి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్, మాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ కాలువలో మరమ్మత్తులు



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాన్ కారణంగా పంట పొలాల్లో చేరిన వర్షపు నీటిని తొలగించేందుకు, పూడుకుపోయిన డ్రైనేజీ కాలువల్లో మరమ్మతులకు అధికారులు సోమవారం శ్రీకారం చుట్టారు.మంత్రి నాగార్జున ఆదేశాల మేరకు డ్రైనేజ్ కాలువలు మరమ్మతులు చేపట్టి, పూర్తిగా తన పంట పొలాల్లో మురుగు తొలగించాలని ఆదేశించడంతో మండలంలోని పలు గ్రామాల్లో డ్రైన్‌లో పుడిగ పనులు ప్రార ంభించారు. కలువుల్లో ఉన్నటువం టి చెత్తాచెదాలను తొలగించి, మురుగు సక్ర మంగా పారుదలయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. అయ్యా పనులను మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బొల్లిము ంత ఏడుకొం డలు,గ్రామ సర్పంచ్ గాజులవెంకట సుబ్బయ్య, తెనాలి మా ర్కెట్ యార్డ్ డైరెక్టర్ గాజుల భగవా నులు,పిఎసిఎస్ చైర్ పర్సన్ తాడి కొండ శీను బాబు మురుగు తొలగించే పను లను పర్యవేక్షించారు.

## స్వామివారికి శాంతి కళ్యాణం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామములో వేంచేసియున్న శ్రీ బాలా త్రిపురసుందరి సమేత అగస్తేశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాస మాసశివరాత్రి చివరి సోమవారం సందర్భము గా స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అన్నభిషేకం, శ్రీసూక్త విధానం,అమ్మ వారికి కుంకుమార్చన,స్వామి వారి శాంతి కళ్యాణం పూజాకార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా దేవస్థానం ఆధ్వర్యంలో మరియు మాస శివరాత్రి భక్త బృందం వారి సౌజన్యంతో జరిగాయి. ఈకార్యక్రమాలు కార్యనిర్వహణాధికారి దీవి వెంకట ప్పలాచార్యుల పర్యవేక్షణ లోబ్రహ్మశ్రీ రాజేష్ శర్మ,అర్చక స్వాములు కొమ్మూ రు బ్రహ్మయ్య మరియు బుద్దు సుందర శర్మ పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి చెక్కు పంపిణీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: అప్పుల బాధ తాళలేక మృతి చెందిన బాధ్యత కుటుంబానికి 7 లక్షల రూపాయల చెక్కును మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. మార్కాపురం మండలంలోని కొండేపల్లి గ్రామానికి చెందిన మూల ఆదినారాయణ అమ్మ వ్యవసాయంలో నష్టాలు రావడంతో అప్పుల బాధ తాళలేకలేక పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఏడు లక్షల చెక్కును ఆమె భర్త మూల కృష్ణారెడ్డికి ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండేపల్లి గ్రామ పెద్ద కుందూరు వెంకటరెడ్డి, మార్కాపురం సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి, వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, కొండేపల్లి సర్పంచ్ కుందూరు బాలమ్మ, ఎంపీటీసీ కుందూరు మల్లారెడ్డి, ఆర్.బి.కె సిబ్బంది హేమవతి తదితరులు పాల్గొన్నారు.



## వాసవి వృద్ధాశ్రమం అధ్యక్షుడిగా గొంట్ల కృష్ణ

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన స్పైసి రెస్టారెంట్ యజమాని గొంట్ల కృష్ణ ప్రకాశం జిల్లా కనిగిరి పట్టణంలో గల వాసవి వృద్ధాశ్రమము నందు గత మూడు సంవత్సరములుగా ఉపాధ్యక్షుడు పదవిని స్వీకరించి సేవలు చేస్తున్న విషయము మనందరికీ తెలిసినదే. సోమవారం ఈ వాసవి వృద్ధాశ్రమము నూతన కమిటీలో మన మిత్రుడు కృష్ణ సేవలు గుర్తించిన కమిటీ వారు ఏకగ్రీవంగా అధ్యక్ష పదవికి ఎన్నిక చేసి ఫౌండేషన్ చైర్మన్ అన్నా రంగనాయకులు, మాజీ అధ్యక్షులు డిఎస్ఆర్ స్వామి చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు.



## వికసిత భారత్ సంకల్ప యాత్రలో బీజేపీ నాయకులు

కంభం, మేజర్‌న్యూస్: సోమవారం సాయంత్రం కంభం మండలం కందులాపురం గ్రామంలో జరిగిన వికసిత భారత్ సంకల్ప యాత్రలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె.వి.నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి




శ్రీనివాసులు, గిద్దలూరు పట్టణ బీజేపీ కార్యదర్శి ఎం.వి.రమణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ మాట్లాడుతూ కేంద్రం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా పేద కుటుంబం ఆకలి తీరుస్తుంది. ఈ పథకం మరో 5 సం.రాలు ఉచితంగా బియ్యం అందిస్తుంది అని ,పేదల కు ఆయుష్మాన్ పదకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ప్రతి సంవత్సరం 5 లక్షల రూపాయలు ఉచిత వైద్య సౌకర్యం కలదని పేదలకు ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకం ద్వారా ప్రతి ఇంటికి లక్షా యాభై వేలు రూపాయలు ఇస్తుందని, జల జీవన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఉచితంగా యివ్వడం జరుగుతుందని, కేంద్ర పథకాలు అర్హులందరూ తప్పకుండా వినియోగించుకోవాలని తెలియ చేయడం జరిగింది.

## మల్లికార్జున స్వామికి లక్ష రూపాయల విరాళం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామానికి చెందిన గూడ వెంకటరెడ్డి కుమారుడు చిన్న బ్రహ్మారెడ్డి కుమారులు ప్రసాద్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కుటుంబ సభ్యులు శ్రీ గుంటి గంగ భవాని అమ్మవారి సన్నిధిలో గల నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున స్వామి ధూప నైవేద్యం కోసం లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఆలయ ధర్మకర్త సన్నే బోయిన హనుమంతరావుకి లక్ష రూపాయలు నగదు అందజేశారు.



# 27న మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఈనెల 27వ తేదీ నుండి జరగబోయే మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మెను జయ ప్రదం చేయాలని సిపిఐ నాయకులు అందే నాసరయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేస్తానని వాగ్దానం చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికీ నాలుగున్నర సంవత్సరాలైనా చేసిన వాగ్దానం నెరవేర్చలేదన్నారు. చనిపోయిన కార్మికుల పిల్లలకి ఉద్యోగాలు ఇవ్వాలని, పారిశుద్ధ్య కార్మికులకు వేతనం 28 వేల రూపాయలు ఇవ్వాలని, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, సబ్బులు నూనెలు ఇవ్వాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పూల సుబ్బయ్య శాంతిభవన్ నుండి మున్సిపల్ కార్మికులతో ర్యాలీగా వెళ్లి మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ గిరి కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి షేక్ ఖాసిం, మున్సిపల్ కార్మికుల యూనియన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కార్మికులు హరిబాబు, రామయ్య, ఏఎస్ రత్నం, వెంకటయ్య, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.





## కార్తీక శోభతో కలకలలాడిన దేవాలయాలు

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో మండలంలోని అన్ని దేవాలయాలు కార్తీక శోభతో కళకళలాడాయి సంతమాగులూరు పరశువేజేశ్వర స్వామి ఆలయం కొప్పరము కొమ్మలపాడు ఏల్చూరు అన్ని దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి దీపారాధనలు చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు.

## వైఎస్ఆర్ బీమాను అందించిన రబ్బానీ

పొదిలి,మేజర్‌న్యూస్: స్థానిక టైలర్స్ కాలనీలో నివాస ముంటున్న షేక్ సైదా గుండె పోటుతో మృతి చెందారు. మట్టి ఖర్చుల నిమిత్తం సోమవారం వారి కుటుంబ సభ్యులకు రూ.10 వేలను వైకాపా మాజీ పట్టణ అధ్య క్షులు షేక్ రబ్బానీబాష అందజేశారు.కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ సుబ్బారావు, వాలంటీరు, గౌసానీబాష తదితరులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీలోని ప్రజలకు తాగునీటి కష్టాలు

**– నగరపంచాయతీ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా**

పొదిలి,మేజర్‌న్యూస్: పొదిలి మున్సిపాలిటీలోని ప్రజలకు త్రాగునీటి కష్టాలు వర్ణనా తీతంగా ఉన్నాయని సిపిఐ మండల సెక్రటరీ వెంకట రత్నం విమర్శించారు. సోమ వారం తూర్పుపాలెంలో మంచినీరు అందక ఇబ్బం దుల పడుతున్న ప్రజల పక్షాన సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక నగర పంచాయతీ కార్యాలయం ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ తూర్పుపాలెం మంచినీటి సరఫరా జరగక పోవడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత్యంతరం లేక బబుల్‌నీటిని కొనుగోలు చేసుకొని దాహార్తి తీర్చుకుంటూ పలు రోగాల బారిన పడుతున్నారన్నారు. నిరుపేదలు మినరల్ వాటర్ కొనలేక ఫ్లోరిన్ నీటిని త్రాగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తూర్పుపాలెంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అనంతరం నగరపంచాయతీ ఏఈకి వినతిపత్రం అందజేశారు.



## భూహక్కుల చట్టాన్ని రద్దు చేయాలి

పర్చూరు, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కోర్టు ఆవరణ ముందు



నిరసన వ్యక్తం చేసి నూతన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ ఈ నెల 11వ తేది నుంచి 15వ తేది రకు విధులను బహిష్కరించి ప్రజలకు నూతన చట్టంపై అవగాహన కల్పిస్తామని అన్నారు. ప్రజలకు హానికల్పించి, ప్రజాస్వామ్య విధానాలను హరించే చట్టాల పట్ల అవగాహన కల్పించి కర పత్రాలను ప్రజలకు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లా నరేంద్ర, చాగంటి సుబ్బారావు, పోతిని సురేంద్ర, సిహెచ్ రమణి, ధనలక్ష్మి, రేష్మ, రావి రమేష్ బాబు, టి రాజేష్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు సిద్ధంగా ఉండాలి

**– టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విరాట్‌నగర్‌ను అభివృద్ధి చేస్తాం**

**– బాబు ష్యూరిటీ,భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు కందుల**

పొదిలి,మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే ,నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందుల నారాయణరెడ్డి కోరారు.ఆదివారం మాజీ శివాలయం ఛైర్మన్



సామంతపూడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక విరాట్‌నగర్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న కందులకు ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు.మహిళలు తిలకం దిద్ది హారతులిచ్చారు.నాయకులు కందులకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి



ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం తథ్యమని,అధికారంలోకి వచ్చిన వెంటనే విరాట్‌నగర్‌ను అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు.కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద,మండల కన్వినర్ మీగడ ఓబులరెడ్డి,పట్టణ కన్వినర్ ముల్లా ఖుద్దూస్,రాష్ట్ర లీగల్‌సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష,జిల్లా కార్యదర్శులు యర్రంరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినుకొండ మల్లికార్జున శ్యామల,ఈదుమూడి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## శుద్ధి చేసిన తరువాత విత్తనాలు నాటాలి

కారంచేడు, మేజర్ న్యూస్: నీటి మునిగిన పంటలను తొలగించి వాటి స్థానంలో వేరే పంట వేసే వారు విత్తన శుద్ధి తప్పక చేసి నాటుకోవాలని డీడీఏ ఎఫ్‌టీసీ మేడం విజయ నిర్మల సూచించారు. మండలంలోని స్వర్ణ, కొడవలివారిపాలెం గ్రామాలను సోమవారం విజయ నిర్మల మేడం ఏరువాక శాస్త్రవేత్తలతో కలిసి నీట మునిగిన వరి, పొగాకు, మిర్చి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మేడం విజయనిర్మల మాట్లాడుతూ ట్రైకోడెర్మా విరిడిని 10కేజీల పశువుల ఎరువులతో కలిసి విత్తనం వేసే ముందు వేసుకున్నట్లయితే వివిధ పంటను ఆశించే తెగుళ్ళను నివారించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక శాస్త్రవేత్త సురేఖ, ఏవో కె సుధీర్‌బాబు, వ్యవసాయ గ్రామ సహాకులు భవాని, లలిత, వెంకటయ్య, జ్యోతి తదితరులున్నారు.







# మిచౌంగ్ తుఫానులో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలి

## తుఫాను వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించిన టిడిపి నిజనిర్ధారణ బృందం

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫానులో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని టిడిపి నిజనిర్ధారణ బృందం డిమాండ్ చేశారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని పెదారికట్ల,సిద్దవరం గ్రామాల్లో తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలను వారు పరిశీలించారు. ఈ సంధర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు నిమ్మల కిష్టప్ప,మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మొన్నటి వరకు కరువుతో అల్లాడిన ఈ ప్రాంతం మిచౌంగ్ తుఫాను ప్రభావంతో శనగ, మిరప, పొగాకు, వరి పంటలు దెబ్బతిన్నాయన్నారు. ఇప్పటి వరకు కనీసం ప్రభుత్వం పంట నష్టంపై అంచనాలు కూడా రూపొందించలేదని విమర్శించారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్య టించి అంచనాలు రూపొందించి రైతులకు నష్టపరి హారం అందించాలని వారు డిమాండ్ చేశారు. గతంలో హుద్ హుద్ తుఫాన్ సంభవించి నప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు రాత్రింబవళ్ళు కష్టపడి పనిచేసి రైతులకు నష్టపరి హారం అందించారన్నారు. కానీ ఇప్పటి ప్రభుత్వం కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శిం చారు. గత టిడిపి హయాంలో తుఫాన్ సంభవించి నప్పుడు మిరప, వరి పంటలకు హెక్టారుకు రూ. 20 వేలు,అపరాలకు రూ. 10 వేలు ఇచ్చి రైతులను ఆదుకు న్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి మిరప,వరి పంటలకు హెక్టారుకు రూ. 30 వేలు,అపరాలకు రూ. 15 వేలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ పరిశీలకులు డి రాజా నాయుడు,రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, నియోజకవర్గ రైతు సంఘం నాయకులు కాకర్ల శ్రీనివాసులు,యర్రగొండపాలెం నియోజకవర్గ రైతు నాయకులు చిట్టాల వెంగళరెడ్డి, పొదిలి, కొనకన మిట్ల మండల కన్వీనర్లు మీగడ ఓబులరెడ్డి, మోర బోయిన బాబురావుయాదవ్, మాజీ ఏఎంసి ఛైర్మన్ చప్పిడి రామలింగయ్య, మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, పొదిలి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్,జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్(బూన్),తాతిరెడ్డి వెంకటేశ్వం రెడ్డి, జ్యోతి మల్లికార్జున, మైనార్టీ నాయకులు ఖల్‌నాయక్, షేక్ షహనాజ్‌బేగం,షేక్ మెహిరున్నీసాబేగం పాల్గొన్నారు.

# బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు- గిరిజనులపై దాష్టీకాలు పెరిగిపోయాయి

## - ఏపీసీసీ సభ్యులు మెడబలిమి వెంకటేశ్వరరావు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: దళిత, గిరిజనులపై దుర్మార్గమైన దారుణమైన కులదురంకార దాష్టీకాలు పెరిగాయని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు గిరిజనులపై దాష్టీకాలు అత్యధికంగా నమోదవుతున్నాయని ఏపీసీసీ సభ్యులు ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని స్వయంగా (ఎన్సీఆర్బీ) వెల్లడించిందని దళితులు గిరిజనులపై నేరాలు ఘోరాలు పేట్రేగిపోతున్నాయని బీజేపీ పాలిత రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్,మధ్యప్రదేశ్ లో అత్యధికంగా నేరాలు నమోదవుతున్నాయి.ఎస్సీ,ఎస్టీలపై దురాగతాల జాబితాలో ఈ రెండు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నట్లు జాతీయ నేరాల నమోదు బ్యూరో (ఎన్సీఆర్బీ) నివేదించింది యోగి ఆదిత్యనాథ్ పాలనలో ఉత్తరప్రదేశ్ లో గతేడాది షెడ్యూల్డ్ కులాలపై 15,368 నేరాలు జరిగాయని ఆ తర్వాత స్థానాల్లో రాజస్థాన్ (8,752), మధ్యప్రదేశ్ (7,733), బీహార్ (6,509) గా ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా గతేడాది దళితులపై 57,428 నేరాలు జరిగితే 2021 లో 50,744, 2020 లో 50,202 నేరాలు చోటుచేసుకున్నాయని తెలియజేశారు. శివరాజ్ సింగ్ చౌహాన్ హయాంలో మధ్యప్రదేశ్ లో షెడ్యూల్డ్ తెగలపై అత్యధిక నేరాలు నమోదయ్యాయని 2020-22లో ఎస్టీలపై నేరాల్లో మధ్యప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. గతేడాది 2,979 నేరాలు ఇదే రాష్ట్రంలో నమోదయ్యాయని ఆ తర్వాత స్థానాల్లో 2,521, 773 చొప్పున రాజస్థాన్,ఒడిశా రాష్ట్రాలు ఉన్నాయన్నారు.2021 లో గిరిజనులపై 2,627 నేరాలు,2020 లో 2,401 నేరాలు మధ్యప్రదేశ్ లో జరిగాయని మోదీ హయాంలో దళితులు,గిరిజనులపై దురాగతాలు పెరిగాయన్నారు. సమాజాన్ని విభజించే బీజేపీ అజెండాలో ఇది భాగమని వ్యాఖ్యానించారు. ఈ దుర్మార్గమైన దారుణమైన కులదురంకార దాడులకు చరమగీతం పాడాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం అనివార్యమని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అలాగే అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఐక్యంగా ఉండి మన శక్తిని చాటుకుందాం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: దళితులందరం ఐక్యంగా మన శక్తిని చాటుకుందామని ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం పిలుపునిచ్చారు. స్థానిక గోలి సదాశివ కళ్యాణ మండపంలో సోమవారం గుమ్మడి ఏసురత్నం అధ్యక్షతన దళిత మహాసభ, కేవీపీఎస్, ఐక్య క్రిస్టియన్, జేఏసీ, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



గుమ్మడి ఏసురత్నం మాట్లాడుతూ నియోజకవర్గం లో మెజార్టీ ప్రజలు ఎస్సీ, ఎస్టీలేనని గుర్తు చేశారు. పాలకులు దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చి వారిని అణచివేస్తున్నారని, మనమందరం ఐక్యంగా ఉండి మన శక్తిని చాటుకుందని అన్నారు. నియోజకవర్గంలో అడహాక్ కమిటీని ఏర్పాటు చేస్తామని గ్రామానికి పది మంది చొప్పున పట్టణంలోని ప్రతి పేటలో ఈ కమిటీల ఆధ్వర్యంలోనే సమావేశాలు నిర్వహించి అంబేద్కర్ భావజాలాన్ని ప్రచారం చేస్తామని తెలిపారు. దళిత పేటల్లో పాలకులు కనీస సౌకర్యాలు కల్పించే విధంగా తగిన బుద్ది చెబుదామని గుమ్మడి ఏసురత్నం సూచించారు. జాతి ఐక్యత కోసం మనమందరం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరికూటి అమృతపాణి, మోపర్తి జాన్, గుమ్మడి రత్నప్రకాష్, గొర్రెపాటి రవికుమార్, లింగం జయరాజ్, గూడూరు శివ రాంప్రసాద్, ఎన్ మోహన్‌కుమార్ ధర్మా, నూకతోటి బాబురావు, జంగం జయపాల్, ఫాస్టర్ బిళ్ళ యోహాన్, దేవరపల్లి బాబురావు, కట్టా గంగయ్య, మున్నంగి అరుణ్ కుమార్, ఎస్‌జె చిరంజీవి, పులిపాటి శేఖర్, పులిపాటి రవి, ఏరిచట్ల స్వామిదాసు, మోపర్తి నతానియేలు, డి అలెక్స్ తదితర దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మానవతా స్వచ్ఛంధ సేవా సంస్థ ఔధార్యం

చీరాల, మేజర్ న్యూస్: దివ్యాంగుల పట్ల మానవతా స్వచ్ఛంధ సేవా సంస్థ తన ఔధార్యాన్ని చాటుకుంది. స్థానిక విఠల్‌నగర్‌లోని చైతన్య మనోవికాస్ రిహాభిటేషన్ సెంటర్‌లోని దివ్యాంగులకు సోమవారం మానవతా స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రతినిధులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు ఎ నాగవీర భద్రాచారి మాట్లాడుతూ అనాధలైన దివ్యాంగ విద్యార్థులకు



తమ వంతు సేవ అందించడం ఆనందదాయకమని అన్నారు. త్వరలో అనాధలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామని మానవతా స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రతినిధులు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండారుపల్లి హేమంత్‌కుమార్, యస్ యల్లమందారెడ్డి, వి దుర్గాప్రసాద్, భార్గవి, సంస్థ కార్యదర్శి వదలి రాధాకృష్ణ, డైరెక్టర్ వెంకన్నబాబు, పి శివాంజనేయప్రసాద్, యం పిచ్చయ్య, షేక్ సిలార్ సాహేబ్ తదితరులు పాల్గొన్నారు.

# సుబ్బారావుకు టిడిపి నాయకుల పరామర్శ

చీరాల, మేజర్‌న్యూస్: అనారోగ్య సమస్య కారణంగా ఇంటిలో విశ్రాంతి పొందుతున్న బండారు సుబ్బారావును నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పరామర్శించారు. స్థానిక బండారు సుబ్బారావు నివాస గృహానికి సోమవారం తెలుగు దేశం పార్టీ నాయకులు హాజరై ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా నాయకులు మాటా డుతూ నియోజకవర్గ ఇంచార్జి ఎంఎం కొండయ్య సూచనల మేరకు బండారు సుబ్బారావును పరామర్శిం చేందుకు వచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు, మాజి జడ్‌పీటీసీ సభ్యుడు గుద్దంటి చంద్రమౌళి, సీనియర్ టిడిపి నాయకుడు షేక్ యాసిన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ క్రీడాకారునికి 'మారం' ఆర్థిక సాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని ఉన్నతస్థాయిలో రాణిస్తూ దేశానికి, తల్లితండ్రులకు, జన్మభూమికి పేరు ప్రతిష్టలు తేవాలని ఎయంసి మాజీ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ నియోజకవర్గ పరిశీలకులు మారం వెంకారెడ్డి పేర్కొన్నారు. జనవరి 21వ తేది నుండి 26వ తేది వరకు దుబాయ్‌లో జరగనున్న ఏషియన్ డాడ్జ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలల్లో అండర్-16 బాయిస్ విభాగంలో పాల్గొనే అవకాశాన్ని చీమకుర్తి పట్టణంలోని వీవర్స్‌కాలనీకి చెందిన మునగాల సుధీర్ కుమార్, నిర్మల దంపతుల కుమారుడు ఎం. విశ్వసాయి సాదించాడు. ఎం. విశ్వసాయి చీమకుర్తి పట్టణంలోని నారాయణ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి. దుబాయ్ వెళ్లేందుకు ప్రయాణ ఖర్చులు, ఇతర క్రీడా ఖర్చులు భరించలేని సాధారణ కుటుంబానికి చెందిన విశ్వసాయి తండ్రి సుధీర్ కుమార్, నారాయణ టెక్నోస్కూలు ప్రిన్సిపాల్ రామక్రిష్ణ, పి.ఇ.టి.సుబ్బారావులు మారం వెంకారెడ్డిని ఆర్థిక సహాయం కోరటంతో సోమవారం మారం స్వగృహంలో రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ పరిశీలకులు, ఎయంసి మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మారం వెంకారెడ్డి మాట్లాడుతూ క్రీడల పట్ల ఉన్న ఇష్టంతో, క్రీడాభివృద్దికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు.



# రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 'కంకణంపాటి బుజ్జి' నియామకం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః "నేషనల్ ధోబి మహాసంగ్" రాష్ట్ర నూతన ఉపాధ్యక్షులుగా "కంకణంపాటి బుజ్జి"ని ఏకగ్రీవంగా నియమిస్తూ "నేషనల్ ధోబి మహాసంగ్" జాతీయ అధ్యక్షులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నారు. పల్నాడు జిల్లా, కోటప్పకొండలో రాష్ట్ర స్థాయిలో జరిగిన రజక ఆత్మీయ సదస్సులో చీమకుర్తి పట్టణానికి చెందిన కంకణంపాటి బుజ్జి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. నూతనంగా నియమితులైన రాష్ట్ర ఉపాధ్యక్షులు కంకణంపాటి బుజ్జి మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 26 లక్షల మంది ఉన్న రజకులకు మా దామాషా ప్రకారం మాకు కేటాయించ వలసిన రాజ్యాధి కారంలోని ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీ, స్థానిక సంస్థలలోని పదవులు, విద్యా, ఉద్యోగి, ఉపాధి అవకాశలల్లో మాకు త్రీవ అన్యాయం జరుగుతున్నదని, మాకు న్యాయం జరగాలంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుల గణన వెంటనే చేపట్టాలని, రజకులకు వృత్తి పరంగా సబ్సీడి లోన్లు ప్రతి బడ్జెట్‌లో కేటాయించాలని, మా రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని, దేశంలో ఉన్నటువంటి 70 శాతం, రాష్ట్రలలో మేము ఎస్సీలు గాను, కేవలం 30 శాతం రాష్ట్రాలలో మాత్రమే బి.సి.లుగా కొనసాగుతున్నామన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక అని చెప్పుకొనే బిసి ముసుగులో ఉన్నటువంటి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్‌తో పాటు మిగిలిన రాష్ట్రాలల్లో ఉన్న రజకులందరినీ ఒకే ఎస్సీ రిజర్వేషను క్రిందకు తేవాలని రాష్ట్ర నూతన ఉపాధ్యక్షులు కంకణంపాటి బుజ్జి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదిలుగా ఆల్ ఇండియా రజకసంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపకులు పాతపాటి అంజిబాబు, నేషనల్ దోభి మహాసంగు రాష్ట్ర అధ్యక్షులు బాలయ్య, బాదుగుల శ్రీను, పూర్ణచంద్రరావు, లక్ష్మీనారాయణ,నేషనల్ ధోభి మహాసంగ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కాకర్ల రాంబాబు,ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి శివనాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## తుఫానుకు దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించిన నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా కొవూరు నియోజకవర్గంలో ఇటీవల తుఫానుకు దెబ్బతిన్న పంట పొలాలను జిల్లా నాయకులు, రైతులు మరియు కొవూరు నియోజక



వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డితో కలిసి కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పరిశీలించారు. తుఫాను కారణంగా దెబ్బతిన్న వరిపంట, కూరగాయల తోటలను మరియు అరటి తోటలను పరిశీలించిన నాగేశ్వరరావు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించే వరకు రైతుల తరఫున తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు.

## తుఫాను సమయంలో రైతులను అప్రమత్తం చేయడంలో ప్రభుత్వం విఫలం

**- పంట నష్ట పోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలి**

**- మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి**

కనిగిరి, మేజర్‌న్యూస్: మిచాంగ్ తుఫాను కారణంగా పంటలు నష్ట పోయిన రైతులను ఆదుకోవడంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి విఫలం అయ్యారని మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నేత ఏరాసు ప్రతాప్ రెడ్డి విమర్శించారు. కనిగిరి మండలంలోని పునుగోడు, బొమ్మిరెడ్డిపల్లి గ్రామాల్లో తుఫాను వల్ల దెబ్బ తిన్న వరి, మిర్చి, పొగాకు పంటలను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి పరిశీలించారు. పంట నష్ట పోయిన రైతులను పరామర్శించి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తుఫాన్ ఉందని 4 రోజులు ముందే వాతావరణ శాఖ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి విశాఖపట్నంలో 10 రోజులు పాటు అక్కడే ఉండి కొద్ది రోజుల్లోనే యధాస్థితికి తీసుకొచ్చారని తెలిపారు. రైతులను అన్ని విధాలుగా అందుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుత సీఎం జగన్మోహన్ రెడ్డి మాత్రం తుఫాను వల్ల పెద్దగా నష్టం జరగలేదనే విధంగా వ్యవహరిస్తున్నారని రైతుల కన్నీరు కనిపించడం లేదా అని విమర్శించారు. బ్యాంకుల్లో, ప్రయివేటుగా రైతులు








అప్పులు తెచ్చుకొని పంటలు సాగు చేసి తుఫాను కారణంగా దెబ్బతిన్నారని వారికి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అడకా స్వాములు, కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, మూలే బ్రహ్మారెడ్డి, మాలపాటి ఓబుళరెడ్డి, బాలు ఓబులరెడ్డి, నాగేశ్వరావు తదితరులు ఉన్నారు.

తెలిపినప్పటికీ రైతులను అప్రమత్తం చేయడంలో వైసీపి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని అన్నారు. రైతులను అప్రమత్తం చేసి ఉంటే పెద్దగా నష్టం వాటిల్లేది కాదని పేర్కొన్నారు. తుఫాను వల్ల కోతలు కోసి నూర్పిడి చేసిన ధాన్యం ,కోత దశలో ఉన్న పంటలకు బాగా నష్టం వాటిల్లిందని చెప్పారు.హుద్ హుద్ తుఫాను సమయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుగానే అధికార

## కరేడు భూములపై సిపిఐ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్‌కి వినతి పత్రం

కందుకూరు, మేజర్‌న్యూస్: హైకోర్టు ఉత్తర్వులు అమలు జరిపి తమ భూములు తమకు స్వాధీనపరిచి ఆన్లైన్ చేయాలని కరేడు గ్రామ దళితులు సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. గ్రామ సర్వే నంబర్ 1287/3 లో 8 .50 ఎకరాలు భూమి ఒక్కొక్కరికి 25



సెంట్లు చొప్పున 34 మందికి పట్టాలు ఇచ్చారని వారు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. భూములు అప్పగించడంలో అధికారుల అలసత్వాన్ని నిరసిస్తూ లోకాయుక్తలో 2017 లో కేసు వేయడం జరిగిందని ఆమెకు తెలిపారు. 2017 అక్టోబర్లో పొజిషన్ చూపించమని లోకాయుక్త ఆదేశాలు ఇచ్చారని వారు తెలిపారు. అప్పటికి అధికారులు స్పందించకపోవడంతో 2018 నవంబర్ నెలలో హైకోర్టును ఆశ్రయించామని వారు వివరించారు. పొజిషన్ చూపించి పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసినా రెవెన్యూ అధికారులు ఇంతవరకు పట్టించుకోలేదని వారు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. 2019లో పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇచ్చి ఆన్లైన్ చేయవలసిందిగా కందుకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారని, తెలిపారు. ఉలవపాడు గ్రామ కాపురస్తుడు పెద్దనేని కొండప నాయుడు కొంత కాలం నుండి మా భూముల్లోకి మమ్మల్ని రానీయకుండా వస్తే చంపేస్తామని కులం పేరుతో దూషిస్తున్నారని ఆమెకు తెలిపారు. ఆయనపై ఉలవపాడు పోలీస్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కోర్టు ఉత్తర్వలను గౌరవించి తమ భూములు తమకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్‌ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటియూసీ నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనంద్ మోహన్, కరేడు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూ యాజమాన్య హక్కు పత్రాలు పంపిణీ

కందుకూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టం పత్రాలను కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని దూబగుంట వాసులకు సోమవారం రెవెన్యూ



అధికారాలు పంపిణీ చేసారు. ఇరవై సంవత్సరాలు నిండిన అసైన్మెంట్ భూముల లబ్ధిదారులకు యాజమాన్య హక్కు పత్రాలను అందించారు. 15వ సచివాలయం కన్వీనర్, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు పల్నాటి చెన్నయ్య తో కలిసి రెవెన్యూ అధికారులు పంపిణీ చేసారు. పల్నాటి చెన్నయ్య మాట్లాడుతూ సిఎం జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పేదల అవసరాలకు అందుబాటులో లేని భూములను వారికి అమ్ముకునే విధంగా చేస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్నాడని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, వీఆర్వో వసంత కుమార్, వీఆర్ఓ శివన్నారాయణ, బండి అశోక్ కుమార్, పల్నాటి మాచర్ల, పల్నాటి కేశవరావు, బండి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల ప్రణాళికలపై గ్రామసభ




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని బోయమడుగుల పంచాయితీ పరిధిలో 2024-25 సంవత్సరానికి సంబంధించి చేపట్టవలసిన పనుల ప్రణాళికపై సోమవారం సర్పంచ్ బొట్లాచిరంజీవి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ పరిధిలో గ్రామాలలో జాతీయ ఉపాధిహామీ పథకం కింద గ్రామాలకు ప్రజలకు అవసరమైన పనులకు సంబంధించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామాలలో ఉపాధి పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాబ్ కార్డు కలిగిన ప్రతిఒక్కరూ పనికి రావాలని జాబ్ కార్డు లేనివారు దరఖాస్తు చేసుకోవాలని ఉపాధిపనులతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిరంజీవి, యంపీటిసి బి.తిరుపతిరెడ్డి, ఉపాధి సిబ్బంది, ప్రజలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మాలధారణ స్వాములకు శ్రీరామ భజనబృందం భోజన వితరణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురంలోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో మాలధారణ స్వాములకు పట్టణానికి చెందిన ప్రధానరహదారి శ్రీరామ భజనబృందం మహిళా భక్తులు సోమవారం భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక శ్రీకామాక్షి సమేత చంద్ర మౌళీ శ్వరస్వామి దేవస్థానం పీఠం నందు ఇండ్ల వెంకటసత్యం ఆధ్వర్యంలో అయ్యప్ప, గోవిందా, శివ, ఆంజనేయ, భవాని మాలధారణ స్వాములకు భిక్షవసతి కల్పించిన



శ్రీరామ భజనబృందం సభ్యులను పీఠం గురుస్వాములు స్వామివారి పట్టువస్త్రంతో సత్కరించి అభినందనలు తెలుపుతూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వాములు, శ్రీరామ మహిళా భజనబృందం సభ్యులు, పట్టణ ప్రముఖులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడులో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని సోమవారం మండలంలోని ఉప్పలపాడు సచివాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా అధికారులు, నాయకులు సచివాలయం పరిధిలో వైసీపి ప్రభుత్వం గతనాలుగున్నర సంవత్సరాల పాలనలో వివిధ సంక్షేమ పథకాలద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారుల వివరాలు వచ్చిన ఆర్థికసంక్షేమం ప్రదర్శన బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమం లక్ష్యంగా రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి కులమతవర్గ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రప్రజల అభిమానాన్ని పొందిన సిఎం జగన్ మరొకసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని సంక్షేమం అభివృద్ధి



జరగాలంటే రాబోవు ఎన్నికల్లో వైసీపిని ఆదరించి అండగా నిలబడి ముఖ్యమంత్రిగా జగన్మోహనరెడ్డికి మరొకసారి అవకాశం కల్పించాలని అన్నారు. అనంతరం సంక్షేమ పథకాల వలన సచివాలయం పరిధిలో ఉప్పలపాడు, గుంతచెన్నంపల్లి పంచాయితీల పరిధిలో ప్రజలకు అందిన ఆర్థిక సాయం గురించి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ రామచంద్రరావు, ఇఓపిఆర్డీ సుందర రామయ్య, సర్పంచ్ వై.ప్రవీణ్ కుమార్, మండల జెసిఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, మండల వైసీపీ యూత్ అధ్యక్షుడు యం.అబేలయ్య, సచివాలయ కన్వీనర్ బి.రవణయ్య, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ప్రజలు, గ్రామ వాలంటీర్లు, పాల్గొన్నారు.



ఒంగోలు నగరంలోని 3వ డివిజన్‌లోని శివాలయం పాపాకాలనీలో కొక్కిలగడ్డ లక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనభోజనాల కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న ఒంగోలు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్.
**- ఒంగోలు, మేజర్‌న్యూస్**



# 47యానాది కుటుంబాలకు వేగేశన నరేంద్రవర్మ ఆర్థికసహాయం





బాపట్ల టౌన్ మేజర్ న్యూస్: తెలుగుదేశంపార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల పర్యటనలో తుఫాన్ భాదితులకు ప్రకటించిన ఆర్థిక సాయాన్ని నేడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కలసి 47కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ మీచౌంగ్ తుఫాన్ బారిన పడి నిరాశ్రయులైన బాపట్ల పట్టణం 3వ వార్డ్ రాజీవ్ నగర్ కాలనీకి సంబందిచిన 47 యానాదుల కుటుంబాలకి చంద్రబాబునాయుడు రూ.5000 ల ఆర్థిక సహాయాన్ని ప్రకటించిన వెంటనే ఆయన ఆర్థిక సహాయంను ఆయన అందజేసారు. తుఫాన్ వలన రాష్ట్రం చాల నష్ట పోయిందని ఈ విపత్తుని వెంటనే జాతీయ విపత్తుగా పరిగణించి తుఫాన్ బాధితులని ఆదుకోవాలి అని ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఈరోజు చంద్రబాబుబాబు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లేఖను రాసారు అన్నారు. బాపట్ల జిల్లా కేంద్రం అయినప్పటికీ కూడా ఇంకా కొన్ని ప్రాంతాలు వర్షం వస్తే జలాశయాలుగా మారుతున్నాయని, ఆ జలాశయాలలోనే వారు జీవనం సాగిస్తున్నారు అని, వారికీ ఏదోకటి చేయాలి అని చంద్రబాబు బాబు తో చెప్పడం జరిగిందని అయన అన్నారు. చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి మరునాడు ఉదయం ఆ ప్రాంతాన్ని సందర్శించి ఈ ప్రాంతం చాల ఘోరంగ వుందని జిల్లా కేంద్రంలోనే దుస్థితి ఇలా ఉండడం చాల బాధగా వుంది అని వారు అన్నారని తెలిపారు. 2024లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లోకి రాగానే పూర్ టు రిచ్ పథకాని పైలట్ ప్రాజెక్ట్ ఇక్కడ నుండే మొదలు పెడదాం అని, వీరి అందరికి పక్క ఇల్లు కట్టించి రోడ్లు కూడా వేసి వారికి నివేసన పట్టాలను ఇద్దామని నారా చంద్రబాబు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, పట్టణ తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్ అక్రమ అరెస్ట్ సిగ్గుచేటు

- ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కు లేదా...?
- జగన్ రెడ్డికి త్వరలో గుణపాఠం తప్పదు
- జనసేన ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: విశాఖ టైకూన్ కూడలి సమస్యలపై నిరసన తెలియజేసేందుకు వెళుతున్న పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను అరెస్టు చేయడం సిగ్గు చేటని ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ ధ్వజమెత్తారు. సోమవారం పత్రికా ప్రకటన ద్వారా మనోహర్ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలను తీర్చాల్సిన ప్రభుత్వమే సమస్యలను సృష్టిస్తుంటే వాటి కోసం విపక్షాలు పోరాడాల్సిన విచిత్రపరిస్థితి రాష్ట్రంలో నెలకొని ఉందన్నారు. విశాఖ ఎంపీ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుకి వాస్తుదోషాలు ఉండటంతో టైకూన్ కూడలి మూసి వేశారు. దీనిపై శాంతియుతంగా నిరసన తెలిపేందుకు సోమవారం ఉదయం కూడలి వద్దకు బయలుదేరిన నాదెండ్ల మనోహర్‌ని నోవాటెల్ హోటల్ వద్దనే పోలీసులు అడ్డుకున్నారు. ఆనంతరం అరెస్టు చేశారు. ఉదయం 9 గంటలకే హోటల్ వద్దకు చేరుకొని కనీసం రూమ్ నుంచి బయటకు రాకుండా అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారు. పోలీస్ అసి స్టెంట్ కమిషనర్ మూర్తి ఆధ్వర్యంలో ముగ్గురు సీఐలు, ఏడుగురు ఎస్సై లతో భారీగా పోలీస్ బందోబస్తు హోటల్ వద్దకు చేరుకుంది. రూమ్ నుంచి బయటకు రావద్దంటూ పోలీసులు అడ్డుకోవడంతో వారికి ప్రజలకు ఉన్న ఇబ్బందులు వివరిస్తూనే మనోహర్ హోటల్ కిందికి వచ్చారు. ప్రజల సమస్యపై నిరసన తెలియజేసేందుకు స్వేచ్ఛ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. పోలీసులను అడ్డుపెట్టుకొని ఏపీలో అరాచక పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. త్వరలోనే ప్రజల చేతుల్లో జగన్‌కు గుణ పాఠం తప్పదని హెచ్చరించారు.

## కరువు, వరద సాయంపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

- ఈనెల 14న కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి
- మీడియాతో వామపక్ష పార్టీల నాయకులు పిలుపు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో కరువు, తుఫాన్ తో వరద బారిన పడి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14వ తేదీన వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక మల్లయ్యలింగం భవనంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మీడియా సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి డివిఎస్ స్వామి మాట్లాడుతూ జిల్లాలో కరువుతో పాటు, తుఫాను కారణంగా రైతులు, ప్రజలు తీవ్రంగా నష్టపోయి అల్లాడుతున్నార న్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టుకు ఇటీవల వచ్చిన తుఫాన్ కారణంగా రెండు గేట్లు కొట్టుకుపోయిన ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదన్నారు. ఈ సమావేశంలో సిపిఐ న్యూ డెమోక్రసీ నాయకులు ఆర్ మోహన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, వడ్డే హనుమారెడ్డి, ఎం ఎస్ సాయి, లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## జనవరిలో జరిగే 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు జయప్రదం చేయండి

- శ్రీ సూర్య విద్యా నికేతన్‌లో బ్రోచర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో 2024 జనవరి 5,6,7 తేదీలలో తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరంలోని గోదావరి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగే 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలను విజయవంతం చేయవలసిందిగా ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు కోరారు. ఆంధ్ర సారస్వత పరిషత్ ప్రకాశంజిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక అన్నవరప్పాడులోని శ్రీ సూర్యవిద్యానికేతన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. తెలుగు భాషలోని 25 సాహితీ ప్రక్రియలపై మూడు రోజులపాటు సదస్సులు ఉంటాయని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు కవులు, రచయితలు ఈ సమావేశంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఆంధ్ర సారస్వత పరిషత్ ప్రకాశంజిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ సూర్య విద్యా నికేతన్ చైర్మన్ రామాల వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే ఈ సాహిత్య సదస్సులో జిల్లా నుంచి కూడా కవులు రచయితలు పాల్గొని తమ కవితా గానం చేయవచ్చని అన్నారు. ఈ సదస్సులో పాల్గొనే జిల్లాలోని కవులు తమ పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. సదస్సులో పాల్గొనే వారికి మూడు రోజులపాటు ఉచిత భోజన, సాధారణ వసతి సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. పేర్లు నమోదు చేసుకునే కవులు, రచయితలు శ్రీసూర్య స్కూల్ అన్నవరప్పాడు, సెల్ నెంబర్ 86394 08444లో నమోదు చేసుకోవలసినదిగా కోరారు. ఈ సమావేశంలో ముస్లిం రచయితల సంఘ అధ్యక్షులు షేక్ మహబూబ్ జాన్, కనిగిరి సాహితీ సుధ ప్రధాన కార్యదర్శి పాలూరి శివప్రసాద్, కొండలు, రవికుమార్, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## 28వ డివిజన్లో ముగిసిన జనచైతన్య యాత్ర

ప్రజల నుండి విశేష స్పందన, పలు సమస్యలపై అర్జీలు స్వీకరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు జనసేన చేపట్టిన జనచైతన్య యాత్ర 28వ డివిజన్‌లో ముగిసింది. జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ సూచన మేరకు డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా జన చైతన్య యాత్ర 58వ రోజు ఒంగోలులోని 28వ డివిజన్‌లో పర్యటించి ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఐదు రోజులు 28వ డివిజన్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటించి పలు సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్య, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేవకపోవడం, ఇళ్ల స్థలాలు



ఇవ్వలేదని, అకారణంగా పెన్షన్లు తొలగించడం వంటివి, ఉపాధి దొరకటం లేదని మా దృష్టికి వచ్చాయని తెలిపారు. వీటిని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకుని పోయి వారికి న్యాయం జరిగేలాగా చూస్తామని జనసేన నాయకులు స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. అలానే అనంతరం డివిజన్లో విజయవంతంగా పర్యటన పూర్తి చేసినందుకు గాను జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళల సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి కళ్యాణ్‌ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు ఆకుపాటి ఉష, పోకల హనుమంతురావు, వీర మహిళ మాదాసు సాయి నాయడు, జనసేన నాయకులు చెన్ను నరేష్, పఠాన్ కాలేషా, తీగల రాము పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రపై స్పోర్ట్స్ వాలంటీర్లకు శిక్షణ



కంభం, మేజర్‌న్యూస్: గురుకుల పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో అర్ధవీడు మండలంలో పని చేయుచున్న పిఈటిలు స్పోర్ట్స్ వాలంటీర్లకు సోమవారం శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సయ్యద్ మస్తాన్‌వలి, మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనిచేస్తున్న పిఈటిలు, పిడి పాల్గొన్నారు.

## మృతి చెందిన జీవాలకు నష్టపరిహారానికి కృషి చేస్తాం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరు గ్రామంలో ఆదివారం రాత్రి ప్రమాదానికి గురై మృతి చెందిన జీవాలకు ప్రభుత్వం తరపున నష్ట పరిహారానికి కృషి చేస్తామని పశు సంవర్థక శాఖ సంయుక్త సంచాలకులు కే.బేబీ రాణి తెలిపారు. సోమవారం మధ్యాహ్నం



సమాచారం తెలుసుకున్న పశుసంవర్ధక శాఖ జెడి బేబీ రాణి అల్లూరు గ్రామంలోని జీవాలు ప్రాణాలు కోల్పోయిన రైతు సోమయ్యను పరామర్శించి దెబ్బతిన్న జీవాలకు ప్రాథమిక చికిత్స చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివారం రాత్రి ఇంటికి వెళుతున్న జీవాలపై కారు ఢీకొనడం వలన 32 జీవాలు మృతి చెందాయని సుమారు పది జీవాలు వరకు దెబ్బలు తగిలాయని వాటికి చికిత్స చేశామన్నారు. ప్రభుత్వం తరపున ఇన్సూరెన్స్ పాలసీ లభించే విధంగా కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లూరు బస్సు వైద్యాధికారిణి శోభ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భైరవకోనలో భక్తుల కార్తీక పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన కార్తీకమాసం చివరి సోమవారం భక్తులు పర్యాటకులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా అర్చకులు ఉదయం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు, కాలభైర వేశ్వర స్వామి, నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను పూజించి పంచామృత అభిషేకం నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరించి కుంకుమార్చన విశేషపూజలను



నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవస్థానం చైర్మన్ సిద్దురమణారెడ్డి సూచనలతో సిబ్బంది అన్నివసతులు కల్పించారు. దేవస్థానం పరిసరాల్లో కార్తీక దీపాలు వెలిగించి మొక్కుబడులు చెల్లించి అనంతరం త్రిముఖ దుర్గాంబ అమ్మవారు, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని పూజలు చేశారు. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో ఇటీవల కురిసిన వర్షాలకు జలపాతం వద్ద నీరు పడుతుండటం వల్ల భక్తులు పర్యాటకులు ప్రముఖులు అధికసంఖ్యలో భైరవకోన తరలిరావడంతో దేవస్థానం పరిసరాలు కిక్కిరిసిపోయాయి.

## షిర్డీలో ఎమ్మెల్యే బుర్రాను కలిసిన జడ్పీటిసి మేకల శ్రీనివాసులుయాదవ్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్దిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ షిర్డీ సాయిబాబా సన్నిధిలో సోమవారం కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూధనయాదవ్‌ను జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి అనంతరం శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సంద ర్భంగా సాయిబాబా దేవస్థానంలో ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం వారు ఎమ్మెల్యే, జడ్పీటిసి, పలువురు ప్రముఖులను సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే



బుర్రా మధుసూదనయాదవ్, జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, ఎయంసి డైరెక్టర్ ఇండ్ల బాలయ్య, పలువురు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని చరిత్ర కలిగిన పురాతన శివాలయం శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి అమ్మవార్లకు పంచామృత కుంకుమ అభిషేకం పూజలు నిర్వ హించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో ఉదయం తెల్లవారుజామున నుండి మహిళలు అధికసంఖ్యలో



పాల్గొని దేవస్థానం ఆవరణలో కార్తీకదీపాలు వెలిగించి మొక్కుబడులు చెల్లించుకుని అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా సిఎస్ పురం పట్టణం పరిసర గ్రామాల నుండి భక్తులు అధికసంఖ్యలో దేవస్థానం వచ్చి పూజలు నిర్వహించడంతో శివాలయం ఆవరణ సందడి నెలకొన్నది.

## పంచాయతీల విధి - విధానాలపై కార్యదర్శులకు శిక్షణ

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పంచాయతీలో ఉమ్మడి పరిపాలన విధానం గ్రామ పంచాయతీలలో సొంత ఆదాయ వనరులపై ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతులను కొత్తపట్నం మండల ఎంపిడిఓ సుజాత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్, జాతి పిత మహాత్మా గాంధీ చిత్ర పాటలకు పూల మాలలు వేసి ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణను ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పి.సుజాత మాట్లాడుతూ గ్రామ పంచాయతీ యొక్క ఆవిర్భావాన్ని పంచాయతీ ప్రాధాన్యాన్ని పూర్తిగా వివరించారు. స్థానిక సంస్థల పితామహుడు లార్డ్ రిప్పన్ స్థానిక సంస్థల కోసం చేసిన కృషిని వివరించారు. 2010 నుండి మనం ఏప్రిల్ 24 ను పంచాయతీ దినోత్సవంగా జరుపు కోవడం వెనుక గల కారణాన్ని వివరించి, లిపంచాయతీ పాలన కు సంబంధించి న ప్రభుత్వ జీవోలను లను సంక్షిప్తంగా వివరించారు. ఆంధ్ర ప్రదేశ్ లో పంచాయతీ రాజ్ చట్టాన్ని 1951 లోనే తీసుకు రావడం జరిగినదని, తర్వాత 73వ రాజ్యాంగ సవరణ ద్వారా దేశం లోని అన్ని రాష్ట్రాల లోనూ 3 అంచెల స్థానిక సంస్థల వ్యవస్థ అమలు చేయాలని చట్టం చేయబడినదన్నారు. గ్రామ పంచాయతీ లెవెల్‌లో పంచాయతీ కార్యదర్శి విధి విధానాలను సంక్షిప్తంగా అందరికీ వివరించడం జరిగింది. ఈఓపి ఆర్ఆర్‌డి బాల



చెన్నయ్య చాలా క్షుణ్ణంగా, ప్రాక్టికల్ గా పంచాయతీ లో ఉండే విషయాలను వివరించడం జరిగింది. ఈ శిక్షణలో భాగంగా గ్రామ పంచాయతీ స్వరూపం - గ్రామ పంచాయతీ నిర్వచనం. రాష్ట్ర ప్రభుత్వానికి, గ్రామ పంచాయతీ కు గల సంబంధం, గ్రామపంచాయతీ సాధారణ ముద్ర మరియు చిహ్నం, గ్రామపంచాయతీ, కార్యనిర్వహణాధికారి, సర్పంచ్‌కు మధ్య గల తేడా, పంచాయతీ కార్యదర్శి విధులు, పంచాయతీ నిధులు, జమలు, ఖర్చులు, సాధారణ సభ, గ్రామ సభ, రెండిటికీ మధ్య గల తేడాలు, కోరం, ఆడిట్ అంశాలు, పన్ను, పన్నేతరాలు, పంచాయతీ సాధారణ నిధులు, వాటిని గ్రామ అభివృధికి ఏ విధంగా ఉపయోగించాలి, ఎంత శాతాల్లో వినియోగించాలి, వర్క్‌లకు సంబంధించిన ఫ్లో చార్ట్ వంటి ఎన్నో పరిపాలనా పరమైన అంశాలు గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగినది.

## పోలీస్‌లపై చర్యలు తీసుకోవాలి

దర్శి, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం ఎస్సై రాజేష్, సీఐ మారుతి కృష్ణను ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ క్రింద అరెస్టు చేయాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రసన్నకు రాష్ట్ర దళితసేన, ప్రజాసంఘాల ఆధ్వ ర్యంలో వినతి పత్రంను అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర దళితసేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్ కుమార్



మాట్లాడుతూ ఎర్రగొండపాలెం మాదిగ కులానికి చెందిన వేశుపోగు మోజెస్‌ను కౌన్సిలింగ్ పేరుతో స్థానిక ఎస్సై రాజేష్, సీఐ మారుతికృష్ణ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి చిత్రహింసలు గురి చేయడాన్ని రాష్ట్రదళితసేన ప్రజాసంఘాల నాయకులు గర్నెపూడి ప్రేమ్ కుమార్, రాచపూడి మోషే, కావూరు నాగమణి, ఈ సందర్భంగా తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటన జరిగి వారం రోజులు కావస్తున్న ఆ నియోజకవర్గ నికి ప్రాతినిధ్యం వ హిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్ గాని స్థానిక ప్రజాప్రతినిధులు ఘటనపై స్పందించిపోవటం బాధాకరం అని ఆయన అన్నారు. పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ పేరుతో చిత్రహింసలుగురిచేసి దళిత యువకుడైన మోజెస్ అవమానానికి గురై తన శరీరంలో పెట్రోల్ పోసుకొని 50శాతం శరీరం కాలిన గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, ఆ ఘటనకై కారకులైన స్థానిక ఎస్సై, సిఐపై ప్రభుత్వం విచారణ జరిపించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ అమలు చేసి కారకులైన పోలీస్ అధికారులను తక్షణం అరెస్ట్ చేయాలని ఉద్యోగం నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు రాచపూడి మోషే, జాన్ ప్రసాద్, ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

### – ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు

### – నిప్పట్లపాడులో‘ వైఏపీ నీడ్స్ జగన్’ కార్యక్రమంలో



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః పార్టీలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని చీమకుర్తి ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం చీమకుర్తి మండలంలోని నిప్పట్లపాడు గ్రామంలోని సచివాలయంలో ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చే సిన సంక్షేమ పథకాలు, సిఎం జగన్ చేసిన మేలును ఎంపిపి వివరించారు.ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశ్వీరదించాలని కోరారు. అనంతరం వైఎస్సార్ సీపి నాయకులతో కలసి పార్టీ జెండా, మా నమ్మకం నువ్వే జగన్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ రాఘవేంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకలు చీదర్ల శేషు, మాలకొండయ్య, సచివాలయ కన్వీనర్లు యోగయ్య, భాషా, గృహసారధులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాలకులు బాధ్యత వహించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: బృహత్తర ఆశయంతో నిర్మించిన గుండ్లకమ్మ జలాశయం గత దశాబ్దం గా రైతులకు నిరుపయోగంగా, గత ఏడాదిగా గేటు మరమ్మత్తులు జరగని కారణంగా జలాశయం నీరు సముద్రం పాలవుతున్న తీరుకు పాలకులు, అధికారులు భాధ్యత వహించాలని పర్యావరణ పరిరక్షణ సంస్థ చైర్మన్ జి. వీర భద్రాచారి విమర్శించారు. సోమవారం సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాల్వలు నిర్మించ



కుండా,పంటకాల మానం ప్రకారం రబీ,ఖరీఫ్ లకు నీరు విడుదల చేయకుండా రైతులను మోసం చేస్తున్న తీరు దుర్మార్గమన్నారు. ఏడాది క్రితం కొట్టుకుపోయిన గేటు పెట్టకమునుపే, మరో గేటు కొట్టుకుపోయిన తీరుకు నీటిపారుదల శాఖ మంత్రి సిగ్గు పడకుండా గత పాలకుల అవినీతి కారణంగా గేట్లు పోయాయనడం సిగ్గులేని,భాధ్యతా రహిత చర్యగా భావించాలని అన్నారు. అధికారులు రైతులకు క్షమాపణ చెప్పి సత్వరం మరమ్మత్తులు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బ్రాహ్మణ పల్లి లోకనాథం,వి.ఉద యకుమార్,ప్రభు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

కందుకూరు, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఏఐటీయూసీ వై.ఎస్.ఆర్.టి.యు.సి, టీఎస్ టియుసి స్వతంత్ర కార్మిక సంఘాలు కలిసి మున్సిపల్ కార్మిక సంఘం జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి ఈనెల 27వ తేదీన మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఆ సమ్మెలో మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని



ఏఐటియుసి కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్ కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం బయట మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో కలసి ధర్నా నిర్వహించి, అనంతరం మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసు అందజేశారు.

## సంక్షేమ హాస్టళ్ల పరిశీలన

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో మామిడ పాలెంలో ఎస్సీ సంక్షేమ హాస్టల్‌ను, ఒంగోలులో తురుపాలెం సంక్షేమ హాస్టల్ అన్నవరప్పాడు సంక్షేమ హాస్టల్ ఆర్టీసీ బస్టాండ్ సంక్షేమ



హాస్టల్ బీసీ సంక్షేమ హాస్టల్ పరిశీలించారు. ఇంటర్ పీజీ డిగ్రీ పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ విద్యార్థులు చదువుతున్న సంక్షేమ హాస్టల్లో బిల్లింగ్ సరిగా లేకపోవడం ఒక్కొక్క రూమ్‌లో 15 మందిపైనే ఉండటం వల్ల విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాధికారత పేరుతో నిర్వహిస్తున్న సంక్షేమ హాస్టల్లో కూడా నిర్వహించాలని రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్ పరిస్థితి దారుణంగా ఉందన్నరు. విద్యకు కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించడం అయిందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్కసారి సంక్షేమ హాస్టల్లో నిద్ర చేయాలని విద్యార్థి చేసి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నగర అధ్యక్షుడు కరుణాకర్, విద్యార్థి జేఏసీ ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, శ్రీనివాస్, లోకేష్, పూర్ణ, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ గణేష్ కు రేపల్లె వైసీపీ టికెట్...!



రేపల్లె, మేజర్‌న్యూస్: ఈసారి ఎలాగైనా టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ను ఓడించేందుకు నేరుగా సీఎం జగన్ రంగంలోకి దిగారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణకు నియోజ కవర్గంలో మంచి పేరు ఉన్నప్పటికీ గౌడ సామాజిక వర్గానికి దగ్గర. కాలేకపోయారు. దీంతో రెండుసార్లు వైసిపి ఓటమి పాలు కావాల్సి వచ్చింది. ముల్లును ముల్లుతోనే తీయాలి అన్నట్టు ప్రత్యర్థిని. రాజకీయంగా దెబ్బ కొట్టాలంటే అదే సామాజిక వర్గానికి చెందిన నేతనే జగన్ ఎంచుకున్నారు. దీనిలో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో అప్పటి కూచినపూడి నియోజకవర్గ లో టిడిపి అభ్యర్థిగా 1985, 1989, 1994లో ఎమ్మెల్యే గా ఎంపికై, మంత్రిగా పనిచేసిన ఈపూరి సీతారావమ్మ తనయుడు డాక్టర్ ఈపూరు గణేష్ దంపతులను వైసీపీ అధిష్టానం దగ్గరకు తీసుకుంది. స్వయంగా సీఎం జగన్ గత నెల 15 న వారిని పార్టీలోకి సాదరంగా చేర్చుకున్నారు.

**అప్పట్లో పిఆర్పీ అభ్యర్థిగా**

గౌడ సామాజిక సామాజిక వర్గానికి చెందిన గణేష్ 2009లో చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందారు. అప్పటి నుండి రాజకీయాలకు దూరంగా ఉంటూ వైద్య వృత్తిలో కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక వైసిపి ఇన్చార్జ్ ఎంపీ మోపిదేవి వెంకటరమణ రావు 2019 ఎన్నికల్లో ఓటమి చెందడంతో వైసీపీ అధిష్టానం రేపల్లె నియోజకవర్గం లో ఈసారి ఎలాగైనా వైసీపీ జెండా ఎగుర వేయాలనే లక్ష్యం తో అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో డాక్టర్ ఈపూర్తి గణేష్ ను పార్టీలోకి తీసుకుని ఇంచార్జీ భాద్యతలు అప్పగించారు.

**ఎంపీగానే కొనసాగనున్న మోపిదేవి...**

మోపిదేవికి రాజ్యసభ సభ్యత్వం ఉండడంతో అతని స్థానంలో ఈపూరు గణేష్ అవకాశం ఇచ్చేందుకు పార్టీలో తీసుకున్నారనే ప్రచారం అప్పట్లోజోరుగా సాగింది. నేడు ఇంచార్జీ గా ప్రకటించి వైసీపీ శ్రేణుల్లో కలవరం సృష్టించింది.

## కార్తీక మాస శివరాత్రి వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు లోని త్రిపురాంతక స్వామి ఆలయంలో సోమవారం నాడు కార్తీక మాస శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగినవి. నవంబర్ 14న స్థానిక శివాలయంలో కార్తీకమాస వేడుకలు ప్రారంభం గాక డిసెంబర్ 12వ తేదీన ఈ వేడుకలు ముగిసినవి. కార్తీక మాస చివరి పర్వదినంలో భాగంగా సోమవారం జరిగిన మాస శివరాత్రి వేడుకలలో వందలాది మంది దంపతులు అభిషేకాలు పూజలో కూర్చున్నారు. ఆలయ అర్చకులు బుచ్చిబాబు శర్మ తదితరులు ఆధ్వర్యంలో స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎండోమెంట్, దాతల ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎండోమెంట్ ఈఓ నారాయణరెడ్డి మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, వేద పండితులు బుచ్చిబాబు శర్మ తదితరులు ఈ వేడుకలను పర్యవేక్షించారు. జడ్పిటిసి దుంపా రమణమ్మ, దుంపా చెంచిరెడ్డి దంపతులు పూజలో పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం



పామూరు, మేజర్‌న్యూస్: కార్తీక మాసం నాలుగవ సోమ వారం సందర్భంగా మండలంలోని మోపాడు గ్రామం లోని వెలసి ఉన్న శ్రీ గొంది మల్లేశ్వర స్వామి దేవస్థాన ంలో టిడిపి నాయకులు దేవరపు మాల్యాద్రి చౌదరి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో దనేంకుల రవి, దేవరపు కొండలు, పచ్చ చిన్న పేరయ్య, పచ్చ పెద్ద పేరయ్య, మోరుబోయిన నరసింహరావు, చప్పిడి చిన్న మాలకొం డ య్య, కవులూరి ఖాజా మస్తాన్, మన్నే ధరేంద్ర, మట్లె రాహుల్ యాదవ్, గోనుగుంట ప్రభాకర్, యర్రసింగు రాయుడు, దారపనేని మాల్యాద్రి పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ప్రజా ప్రతినిధులు



కనిగిరి, మేజర్‌న్యూస్: కార్తీక మాసం సంధర్భంగా శ్రీశైలం మల్లిఖార్జున స్వామి, భ్రమరాంభికా దేవి వార్లను మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి, శచిదేవి దంపతులతో కలిసి జిల్లా పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, సరిత దంపతులు, హనుమంతునిపాడు, కనిగిరి, వెలిగండ్ల జడ్పిటీసి సభ్యులు డాక్టర్ దద్దాల నారాయణ, మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డిలు దర్శించుకున్నారు. వారిని దేవస్థానం వేద పండితులు స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## 13న యాదవ కార్తీక వన భోజన మహోత్సవం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో యాదవ కార్తిక వన భోజన మహొత్సవం, గంగమ్మ-గౌరమ్మల నిమజ్జన కార్యక్రమంను మార్గశిర శుద్ధ పాడ్యమి ఈనెల 13వ తేదీ బుధవారం నాడు నిర్వహించబడును. ప్రతి ఏటా కార్తీక మాసంలో నిర్వహి స్తున్న గంగమ్మ-గౌరమ్మల పూజా కార్యక్రమం, పరమ శివ య్యకు అభిషేక పూజలను కుల-మతాలకు అతీతంగా ప్రతిరోజు శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు డిసెం బర్ 12 వరకు నిర్వహించబడుతుంది. ఈ నెల 13వ తేదీ గంగమ్మ- గౌరమ్మల నిమర్జన కార్యక్రమం శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నుంచి బయలుదేరి దిగువమెట్ట దగ్గర గల సగిలేరు వాగు వద్ద పూజా కార్యక్రమం నిర్వహించి నిమజ్జనం చేయబడును. అనంతరం కే.యస్. పల్లె దగ్గర గల భీమలింగేశ్వర ఆలయంలో కార్తీక వనభోజన మహొత్సవంను నిర్వహించబడును. కావున గిద్దలూరు నియోజకవర్గంలోని యదు వంశ సోదర, సోదరీమణులు, భక్తాదులందరూ విరివిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని దేవస్థానం అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఓ.వెంకటయ్య యాదవ్, చల్లా రమేష్ యాదవ్, పాలక మండలి సభ్యులు తెలియజేశారు.

## సామాజిక కార్యకర్తలకు ఘన సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పురాతన వెంక టేశ్వర స్వామి గుడి నూతన అయ్యప్ప స్వామి గుడి పక్కన ఉన్న పురాతన అమ్మ ఆశ్రమం కొంగలవీడు రోడ్డు నందు సోమవారం కొసరాజు ఆర్తి, జాహ్నవి మెమోరియల్ చారిట బుల్ ట్రస్ట్ నూతన ప్రారంభోత్సవం సందర్భంగా సోమవారం పలువురు సామాజిక కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులను స్త్రీ శిశు సంక్షేమ శాఖ మహిళామణులు విశ్రాంత ప్రాజెక్టు డైరెక్టర్ కే.సామ్రాజ్యంలు ఘనంగా సత్కరించారు. అనంతరం కే.సామ్రాజ్యం మాట్లా డుతూ బియస్ నారాయణరెడ్డి ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో పనిచే యడమే అదృష్టవంతులన్నారు. మరియు సామాజిక కార్యక్ర మంలో భాగంగా వృద్ధులకు ఆశ్రయం కల్పించడం యువ తకు లీడర్ క్వాలిటీస్ పెంపొందించడం ఆధ్యాత్మికంగా ప్రజ లను మంచి మార్గంలో నడిపిస్తున్నందుకు ఆయన కు సన్మా నం చేయడం మేము అదృష్టంగా భావిస్తున్నామని మా సంస్థ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కే.సామ్రా జ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మం డల ప్రజా పరిషత్ అధ్యక్షులు కడప లక్ష్మీదేవి, మాజీ ఎంపీపీ కడ ప వంశీధర్ రెడ్డి, ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి అమ్మ ఆశ్రమం వ్యవ స్థాపకురాలు సిరిగిరి తిరుపతమ్మ, విశ్రాంత సిడిపిఓ విజ యలక్ష్మి, స్త్రీ శిశుసంక్షేమశాఖ మహిళామణులుపాల్గొన్నారు.

## ప్రజలను పోరాటాల వైపు మళ్లించాలి: సీపీఐ మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ప్రజల దైనందిన సమస్యల పరిష్కారానికై క్రిందిస్థాయి గ్రామ శాఖలు క్షేత్రస్థాయిలో ఉత్సాహంగా పనిచేసి ప్రజలను పోరాటాల వైపు మళ్లిం చాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో సోమవారం సీపీఐ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం సీపీఐ జిల్లా నాయకులు బత్తుల శ్యామ్యూల్ అధ్యక్షతన జరిగింది. సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్ తొలుత సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. సీపీఐ కేర రాష్ట్ర కార్యదర్శి కామ్రెడ్ కన్నన్ రాజేంద్రన్‌కు, గత సమావేశం నుంచి మృతి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు, తుఫాను దాటికి మృతి చెందిన వారికి సంతాపం తెలిపారు. అనంతరం జల్లి విల్సన్ మాట్లాడుతూ కేంద్రలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజా సమస్యలు గాలికి వదిలేసి కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు షేక్ కాలేషాగారి ఖాదార్ బాషా, చీరాల సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిం తమల ప్రకాష్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైఖ్యా జిల్లా కన్వీనర్ జె. రత్నకుమారి, కోలా వీరాజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు త్రిపుర కృష్ణారెడ్డి, సీపీఐ సీనియర్ నాయకులు పొదిలి శ్రీమన్నారాయణ,షేక్ సుభాని, పొట్లూరి రామాంజమ్మ, చీదర్ల కొండయ్య, సన్నమూరి శ్రీనివాసరావు, మల్లవరపు రమణ, దుర్గాప్రసాద్, శివ, మెగిలి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి సమ్మె

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మి కుల సమస్యలను సత్వరమే పరిష్కరిం చాలని లేనిచో ఈ నెల 27వ తేదీ నుంచి సమ్మెబాట పట్టడం జరుతుందని జిల్లా ఎఐటియుసి అధ్యక్షులు సయ్యద్ యాసిన్ హెచ్చరించారు. సోమవారం కనిగిరి మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మున్సిపల్ ఓపెన్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తానని నాలుగేళ్ల కిందట సీఎం జగన్ ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ కార్మికులు, డ్రైవర్లకు 11వ పిఆ ర్సి ప్రకారం రూ.20 వేల కనీస వేతనం కరువు భత్యం ఇవ్వాలన్నారు. విధులు నిర్వహణలో ప్రాణాలు కోల్పోయి డ్రైనేజ్ కుటుంబాలకు 30 లక్షల పరిహారం ఇ వ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాలు నేటికీ అమలు కాలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గుజ్జుల బాలిరెడ్డి, జిపి రామారావు, కనిగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏ.కోటయ్య, సిహెచ్ అశోక్, నాసర్, కిరణ్, మస్తాన్, పవన్, మధు, ఐజాక్ పాల్గొన్నారు.

## ఆర్‌డి రామకృష్ణ పుట్టినరోజు వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్‌డి రామకృష్ణ 64వ పుట్టినరోజు వేడుకలు గిద్దలూరు మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఆర్‌డి రామకృష్ణ కేక్ కట్ చేసిన అనంతరం పలువురు నేతలు ఆయన అభిమానులు మున్సిపల్ సిబ్బ ంది సాలువ పూలమాలతో సత్కరించి పుట్టినరోజుశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణ, భాస్కర్, కౌన్సిల ర్ మద్దర్ల శ్రీనివాసులు, గోడు వెంకటే శ్వర్ రెడ్డి, పోలపల్లి శివ, లుక్కు రమేష్, దమ్మాల జనార్ధన్, నగర పంచాయతీ కమిషనర్, గిద్దలూరు నియోజకవర్గం సూర్య ఆర్‌సి ఇంచార్జ్ బేస్తవారిపేట రమణ, రాచర్ల సూర్య విలేకరి గిద్దలూ రు రమణయ్య ఆయన నివాసంలో సన్మానించారు. నగర పంచాయతీ సిబ్బ ంది, వైసీపీ నాయకులు ఆయనకి పుట్టి నరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేయాలి: కొల్లా

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ మిచౌంగ్ తుఫాను దాటికి నేల వాలి నీట మునిగిన వరి పైరు ధాన్యం ఎలా ఉన్నా ప్రభు త్వం నిర్ణయించిన మద్దత్తు ధరకే కొనుగోలు చేయాలని నల్లమడ రైతుసంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో సోమవారం మిచౌంగ్ తుఫాను, కరువు నష్టాలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అధ్యక్షతన జరిగింది. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేబీ శ్రీధర్ స్వాగతం పలకగా ముఖ్యఅతిధి డాక్టర్ రాజమోహన్ మాట్లాడుతూ మిచాంగ్ తుఫాను ప్రభావంతో బాపట్ల పరిధి లోని కంకటపాలెం జమ్ములపాలెం నరసాయపాలెం పర్చూ రు పరిదిలోని చెరుకూర్రు, కారంచేడు, కుంకలమర్రు పరి సర ప్రాంతాలలో తుఫాను ప్రభావంతో పంటలు బాగా దెబ్బతిన్నాయన్నారు. 1967 నాగార్జునసాగర్ ప్రారంభించిన తర్వాత కూడా నల్లమడ డ్రైన్‌లోకి మురుగు నీరు పారుదల జరిగేదన్నారు. గతంలో వాణిజ్య పంటలు పండిరచుకోవడా నికి నల్లమడ వాగులో ఉన్నటువంటి నీరు సరిపోయే దన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమైఖ్యా జిల్లా కన్వీనర్ జె. రత్నకుమారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు త్రిపుర కృష్ణారెడ్డి, సీపీఐ సీనియర్ నాయకులు పొదిలి శ్రీమన్నారాయణ,షేక్ సుభాని, పొట్లూరి రామాంజమ్మ, దుర్గాప్రసాద్, శివ తదితరులున్నారు.